
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 కర్నూలు జిల్లా వార్తలు
బుధవారం 18 డిసెంబరు 2024



కోసిగి సంతలో ఓ పొట్టేలు భారీ ధరకు అమ్ముడపోయింది. వందల సంఖ్యలో వచ్చిన పొట్టేళ్లలో ఆ ఒక్కటే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ పొట్టేలు ధర ఎంతో తెలియాలంటే ముందుగా దేవర కథ తెలియాలి.



దేవర ధర రూ. 1.28 లక్షలు



కోసిగి సంతలోనే తలపడుతున్న పొట్టేళ్లు

కోసిగి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కోసిగి మండలంలోని వందగల్లు గ్రామానికి చెందిన వెంకటేశ్ ఓ పొట్టేలుకు దేవర అనే పేరు పెట్టి పెంచాడు. మంగళవారం కోసిగిలో జరిగిన సంతలో దేవరను విక్రయించేందుకు తీసుకువచ్చాడు. దేవరను పెద్దకడుబూరు మండలం బాపులదొడ్డి గ్రామానికి చెందిన ఓ రైతు రూ.1.28 లక్షలకు తమ ఊరిలో జరిగే జాతర కోసం కొనుగోలు చేశాడు. ఇప్పటి వరకు కోసిగి మార్కెట్‌లో అత్యధిక ధరకు అమ్ముడైన పొట్టేలు ఇదే కావడం రికార్డ్. కోసిగితో పాటు ఆదోని, ఎమ్మిగనూరు, కౌతాళం, మంత్రాలయం, పెద్దకడుబూరు, పత్తికొండ, ఆలూరు, తదితర ప్రాంతాల నుంచి గొర్రెల వ్యాపారులు, రైతులు పెద్ద ఎత్తున కోసిగి సంతకు గొర్రెలను తెచ్చారు. పొట్టేళ్లను కొనుగోలు చేయడానికి వ్యాపారులు, రైతులు పోటీ పడ్డారు. రూ.20 వేలు మొదలుకొని రూ.లక్షకు పైగా ధర పలికాయి. మంగళవారం ఒక్కరోజే ఈ సంతలో రూ.కోటికి పైగా వ్యాపారాలు జరగడం విశేషం.



కోసిగిలో రేణుకా ఎల్లమ్మ ఆలయ మైదానంలో జరిగిన గొర్రెల సంతకు వచ్చిన జనం

నాలుగు బైకులు గెలిచిన పొట్టేలు

నేను కర్ణాటక రాష్ట్రం బాగల్‌కోట నుంచి రూ.లక్షకు పైగా పెట్టి పొట్టేలును కొనుగోలు చేశాను. ఇప్పటి వరకు పందెం పోటీల్లో నాలుగు బైకులు గెలుచుకుంది. మంగళవారం కోసిగి సంతలో పొట్టేలు రూ.1.28 లక్షలకు కొనుగోలు చేశారు. ఇదే అత్యధికంగా పలికిన ధర. దేవర నా నుంచి దూరం అవుతున్నందుకు కాస్త బాధగానే ఉంది.

\- వందగల్లు వెంకటేశ్



నేటి నుంచి డిపార్ట్‌మెంట్ పరీక్షలు



కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఏపీపీఎస్సీ నిర్వహించనున్న డిపార్టుమెంట్ పరీక్షలపై డీఆర్వో వెంకటనారాయణమ్మ మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిపార్టుమెంట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. 18, 20, 22 తేదీల్లో ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో పరీక్షలు జరుగుతాయని, రెండు కేంద్రాల్లో 1,710 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు.

కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ బస్తిపాటి

కర్నూలు అర్బన్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా కేంద్ర మంత్రి కార్యాలయంలో కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రితో చర్చించారు. తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, సాగునీటి ప్రాజెక్టులు నిధులు కేటాయించాలని ఎంపీ కోరారు.



రోడ్ల పనులకు ఆమోదం

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సీసీ, బీటీ రోడ్ల పనులకు కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆమోదం తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం సమన్వయంతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా కర్నూలు జిల్లాలో రూ.62 కోట్లతో 109 కిలో మీటర్ల మేర సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.



ముగిసిన పంటల బీమా

వరి పంటకు మాత్రం
ఈ నెల 31 వరకు అవకాశం

కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత రబీలో ప్రధానమంత్రి ఫసల్ బీమాతోపాటు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల అమలుకు సంబంధించి వివిధ పంటలకు రైతులు చెల్లించాల్సిన ప్రీమియం గడువు ఈ నెల 15తో ముగిసింది. ఎంత మంది రైతులు ఏయే పంటలకు ప్రీమియం చెల్లించారో వివరాలను మండల వ్యవసాయాధికారులు సేకరిస్తున్నారు. అదేవిధంగా వరి పంటకు సంబంధించి ఈ నెలాఖరు వరకు ప్రీమియం చెల్లించేందుకు గడువు ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేడీ వరలక్ష్మి తెలిపారు.

ప్రత్యేక ఆధార్ క్యాంపులు

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కర్నూలు డివిజన్ పరిధిలోని సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డీఎల్‌డీవో జీవీ రమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు ఉండే వారికి ఈ నెల 17 నుంచి 20 వరకు, అదేవిధంగా ఈ నెల 26 నుంచి 28 వరకు ప్రత్యేక క్యాంపులు అందుబాటులో ఉంటాయన్నారు. ఇప్పటి వరకు ఆధార్ కార్డు పొందని వారి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'గ్యాప్' అమలుకు శ్రీకారం

సాగు ఖర్చులు తగ్గించేందుకు
వినూత్న ప్రయోగం

కర్నూలు అగ్రికల్చర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): రైతులకు గుదిబండగా మారిన పురుగు మందులు, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించేందుకు వ్యవసాయ శాఖ గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్ (గ్యాప్) కార్యక్రమాన్ని చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో ఆలూరు, పత్తికొండ మండలాల్లో వేరుశనగలో గ్యాప్ పొలంబడి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ విధానంలో గత ఖరీఫ్‌లో పండించిన వేరుశనగలో ఆర్గానిక్ సర్టిఫికేషన్ అధికారులు రికార్డులను పరిశీలించి శాంపిల్స్ తీసి గుంటూరులోని లాంఫాం ల్యాబ్‌కు తీసుకెళ్లినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికార వర్గాలు తెలిపాయి. అక్కడ ల్యాబ్‌లో పరీక్షించగా.. అన్నింటిలోనూ కెమికల్స్ మోతాదుకు మించి ఉన్నట్లు నిర్ధారణ అయింది. గ్యాప్ పొలం బడులతో పండించిన వేరుశనగలో ఆప్లాట్యాక్సిన్ కెమికల్ మోతాదుకు మించి ఉన్నట్లు తేలింది. ఈ రెండు మండలాల నుంచి తీసిన అన్ని శాంపిల్స్ ఫెయిల్ అయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. అదేవిధంగా వెల్దుర్తి మండలంలోని శ్రీరంగాపురం, తుగ్గలి మండల కేంద్రంలో గ్యాప్ పద్ధతులకు అనుగుణంగా కొర్ర సాగు చేపట్టారు. పంట ఉత్పత్తులు వచ్చిన తర్వాత సర్టిఫికేషన్ అధికారులు ఆయా మండలాల్లో పర్యటించి వెల్దుర్తి మండలంలో 15, తుగ్గలి మండలంలో 10 శాంపిల్స్ సేకరించి గుంటూరు లాంఫాం ల్యాబ్‌కు పంపారు. అక్కడ పరీక్షించిన తర్వాత కెమికల్స్ లేవని తేలింది. అన్ని శాంపిల్స్ ల్యాబ్‌లో మంచి ఫలితాలను చూపాయని అందువల్ల త్వరలో కొర్రకు ఆర్గానిక్ సర్టిఫికెట్లు ఇచ్చే అర్హతలు ఉన్నాయని, చిరుధాన్యాలైన కొర్ర వినియోగం అతితక్కువగా ఉండటం వల్లనే కెమికల్స్ వినియోగం తగ్గిపోయిందని పరీక్షల్లో తేలింది. అదేవిధంగా వరిలో కూడా గ్యాప్ పొలంబడి కార్యక్రమం సంబంధించి ఫలితాలు రాబట్టేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.



ధ్రువీకరణ పత్రాలు అందుకుంటున్న మహేశ్వరరెడ్డి, బి.హనుమంతు



కర్నూలు ఎంఐ ఈఈ కార్యాలయంలో కర్నూలు డీసీ-9 ఎన్నికకు హాజరైన డబ్ల్యూయూఏ అధ్యక్షులు

డీసీ అధ్యక్షులు ఏకగ్రీవం

- సాగు నీటి ఎన్నికల్లో రెండో ఘట్టం ప్రశాంతం
- కోడుమూరు డీసీ-8, కర్నూలు డీసీ-9 పీఠం కోసం పోటాపోటీ
- టీడీపీ సీనియర్ నేతల జోక్యంతో ఏకగ్రీవం
- 21న ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఎన్నిక

కర్నూలు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి):

తుంగభద్ర దిగువ కాలువ (టీబీపీ ఎల్లెల్సీ) డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు అధ్యక్ష, ఉపాధ్యక్షులు కొలువుదీరారు. జలవనరుల శాఖ అధికారుల పర్యవేక్షణలో డీసీల ఎన్నిక ప్రక్రియ మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. సాగునీటి సంఘాల ఎన్నికల్లో రెండో ఘట్టం డీసీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో జిల్లా ఇరిగేషన్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. చివరి ఘట్టంలో కీలకమైన ప్రాజెక్టు కమిటీ (పీసీ) చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకోవాల్సి ఉంది. ఎల్లెల్సీ పీసీ చైర్మన్ పీఠం కోసం ఐదుగురు, గాజులదిన్నె ప్రాజెక్టు కమిటీ చైర్మన్ స్థానానికి ఇద్దరు పోటీ పడుతున్నారు. అధినేత చంద్రబాబు అనుగ్రహం ఎవరికో అన్న పార్టీలో చర్చ జరుగుతోంది. ఆశావహులు ఇప్పటికే ప్రయత్నాలు షురూ చేశారు. ఈ నెల 21న పీసీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం జలవనరుల శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

జిల్లాలో తుంగభద్ర దిగువ కాలువ (టీబీపీ ఎల్లెల్సీ), గాజులదిన్నె ప్రాజెక్టు, హంద్రీనీవా కాలువ, టీబీపీ హెచ్చెల్సీ ఆలూరు బ్రాంచి కాలువ సహా చిన్ననీటి పారుదల చెరువులకు సాగునీటి వినియోగదారుల సంఘాల (డబ్ల్యూయూఏ)కు పాలకవర్గం ఎన్నికలు ఈ నెల 14న ముగిశాయి. టీబీపీ ఎల్లెల్సీ పరిధిలో డబ్ల్యూయూఏ అధ్యక్షులుగా ఎంపికైన 58 అధ్యక్షులు మంగళవారం జరిగిన హొళగుంద డీసీ-1, కౌతాళం డీసీ-2, కోసిగి డీసీ-3, పెద్దకడుబూరు డీసీ-4, ఎమ్మిగనూరు డీసీ-5, ఎమ్మిగనూరు డీసీ-6, గోనేగండ్ల డీసీ-7, కోడుమూరు డీసీ-8, కర్నూలు డీసీ-9, కర్నూలు డీసీ-10 అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎన్నికల నోడల్ అధికారి, జలవనరుల శాఖ కర్నూలు సర్కిల్ ఎస్ఈ బి.బాలచంద్రారెడ్డి పర్యవేక్షించారు.

ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్ష పీఠం ఎవరికో..?

జిల్లాలో తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ), గాజులదిన్నె ప్రాజెక్ట్‌లకు ప్రాజెక్ట్ కమిటీ (పీసీ) ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నెల 21న పీసీ ఎన్నికల కోసం రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. బుధవారం కలెక్టర్ రంజిత్‌బాషా నోటిఫికేషన్ జారీ చేస్తారు. కర్నూలులోని జలమండలి కార్యాలయంలో రెండు పీసీ చైర్మన్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎల్లెల్సీ పీసీ పరిధిలో 10 మంది డీసీ అధ్యక్షులు ఉన్నారు. వీరిలో హొళగుంద, కౌతాళం, పెద్దకడుబూరు, ఎమ్మిగనూరు డీసీ-6, కర్నూలు డీసీ-9 అధ్యక్షులు పోటీ పడుతున్నారు. పెద్దకడుబూరు డీసీ అధ్యక్షుడు నరవ రమాకాంతరెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. గాజులదిన్నె ప్రాజెక్టు కమిటీ పరిధిలో 12 డబ్ల్యూయూఏలు ఉన్నారు. పీసీ చైర్మన్ రేసులో కోడుమూరు డబ్ల్యూయూఏ-2 అధ్యక్షుడు కేఈ మల్లికార్జునగౌడ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. కృష్ణగిరి మండలం పోతుగల్లు డబ్ల్యూయూఏ అధ్యక్షుడు సోములగౌడ్ కూడా ప్రయత్నాలు చేస్తున్నారు.

డీసీ అధ్యక్షుల ఎన్నిక ముచ్చట్లు

- ఆలూరు నియోజకవర్గంలో హొళగుంద డీసీ-1 అధ్యక్ష అభ్యర్థిగా మిక్కిలినేని వెంకటశివప్రసాద్‌ను టీడీపీ ఇన్‌చార్జి బి.వీరభద్రగౌడ్ ముందే ఖరారు చేయడంతో ప్రక్రియ ప్రారంభమైన గంటలోపే ఆయన ఎన్నిక పూర్తి అయింది. టీడీపీ యువనేత బి.గిరి మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఆలూరు బ్రాంచి కెనాల్ డీసీ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నిక అనంతపురం జిల్లా గుంతకల్లు టీబీపీ హెచ్చెల్సీ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగింది. అధ్యక్షుడిగా నగరడోణ కిష్టప్ప ఎంపికయ్యారు.
- మంత్రాలయం నియోజకవర్గంలో మూడు డీసీలు ఉన్నాయి. కౌతాళం డీసీ-2 అధ్యక్షుడిగా పి.టిప్పుసుల్తాన్, కోసిగి డీసీ-3 అధ్యక్షుడిగా జంపాపురం అనంతసేనారెడ్డి, పెద్దకడుబూరు డీసీ-4 అధ్యక్షుడిగా నరవ రమాకాంతరెడ్డి పేర్లను మంత్రాలయం ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి ముందుగానే ఎంపిక చేశారు. దీంతో డీసీల పరిధిలోని డబ్ల్యూయూఏ అధ్యక్షలు ఎన్నిక కేంద్రానికి వెళ్లి అధ్యక్ష, ఉపాధ్య అభ్యర్థుల జాబితా ఇవ్వడంతో అధికారులు ఏకగ్రీవ ఆమోదంతో ఎన్నిక జరిగినట్లు మినిట్స్ పుస్తకాల్లో రాసి డిక్లరేషన్ ఫారం అందజేశారు.
- ఎమ్మిగనూరు నియోజకవర్గంలోనూ మూడు డీసీలు ఉన్నాయి. ఇక్కడ కూడా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరెడ్డి ఎమ్మిగనూరు డీసీ-5 అధ్యక్షుడిగా ఇబ్రహింపురానికి చెందిన బోయ కాశీం, ఎమ్మిగనూరు డీసీ-6 అధ్యక్షుడిగా హలహర్వికి చెందిన ఎన్.గోవర్ధన్‌రెడ్డి, గోనేగండ్ల డీసీ-7 అధ్యక్షుడిగా బావిగడ్డ హుశేన్‌సాబ్‌లను ఎంపిక చేయడంతో పోటీ లేకుండా ముగిశాయి. డీసీ-5 అధ్యక్ష పీఠం కోసం పెద్దకడుబూరు మండలం హెచ్.మురవని డబ్ల్యూయూఏ అధ్యక్షుడు సత్యగౌడ్ ఆశించారు. పదవి దక్కకపోవడంతో నిరుత్సాహంతో వెనుదిరిగారు.
- కోడుమూరు నియోజకవర్గంలో మూడు డీసీ ఉన్నాయి. టీడీపీ సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి డీసీ అధ్యక్షుల ఎన్నికలను డబ్ల్యూయూఏలకే వదిలేయడంతో ఆశావహులు చివరి వరకు ప్రయత్నించారు. కోడుమూడు డీసీ-8 పీఠం కోసం గోరంట్లకు చెందిన కురవ చంద్రశేఖర్, గూడూరుకు చెందిన పొన్నకంటి నాయుడులు చివరి వరకు పోటీ పడ్డారు. చివరికు ముఖ్యనాయకుడు జోక్యంతో కురవ చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నారు. కర్నూలు డీసీ-9 అధ్యక్ష పీఠం కోసం ఆర్.ఖానాపురం డబ్ల్యూయూఏ అధ్యక్షు కె.మహేశ్వరరెడ్డి, పోలుకల్లు డబ్ల్యూయూఏ అధ్యక్షుడు తిమ్మప్పలు పోటీ పడ్డారు. ఐదుగురు సభ్యులు ఉంటే.. ఇద్దరికి చెరో సభ్యుడు మద్దతు ఇచ్చారు. రేమట అధ్యక్షుడు ఎం.రాఘవేంద్రరెడ్డి మద్దతు కీలకంగా మారింది. మొదట్లో ఆయన తిమ్మప్ప వైపు మొగ్గ చూపినా.. బయట వ్యక్తి ఒకరు ఫోన్ చేయడంతో మనసు మార్చుకుని మహేశ్వరరెడ్డికి మద్దతు ఇచ్చారు. దీంతో తిప్పమ్మ డబ్ల్యూయూఏ అధ్యక్ష పదవి కూడా రాజీనామా చేస్తానంటూ హాజరు పుస్తకంలో సంతకం పెట్టి బయటకు వెళ్లిపోయారు.



టీబీపీ ఎల్లెల్సీ పరిధిలో డీసీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వీరే

డీసీ కమిటీ	అధ్యక్షులు	ఉపాధ్యక్షులు
హొళగుంద డీసీ-1	మిక్కిలినేని వెంకట శివప్రసాద్	ఎస్. మల్లన్న
కౌతాళం డీసీ-2	పి.టిప్పు సుల్తాన్	బెత్తిరెడ్డి గంగాభవాని
కోసిగి డీసీ-3	జంపాపురం అనంతసేనారెడ్డి	ఎ. వెంకటరాముడు
పెద్దకడబూరు డీసీ-4	నరవ రమాకాంతరెడ్డి	సి. చంద్ర
ఎమ్మిగనూరు డీసీ-5	బి. కాశీం	బోయ నరసింహులు
ఎమ్మిగనూరు డీసీ-6	ఎన్. గోవర్ధన్‌రెడ్డి	బి.నాగేశ్
గోనేగండ్ల డీసీ-7	బావిగడ్డ హుశేన్‌సాబ్	కడిమెట్ల సూర్యనారయణరెడ్డి
కోడుమూరు డీసీ -8	కురవ చంద్రశేఖర్	పొన్నకంటి నాయుడు
కర్నూలు డీసీ-9	కె. మహేశ్వరరెడ్డి	బి. హనుమంతు
కర్నూలు డీసీ-10	అవిజ ధర్మారెడ్డి	బలగల వనమక్క
టీబీపీ హెచ్చెల్సీ పరిధిలో..		
ఆలూరు బ్రాంచి కెనాల్	నగరడోణ కిష్టప్ప	మీసాల రామాంజనేయులు

జైలు జీవితాన్ని గుణపాఠంగా తీసుకోవాలి

ఎస్పీ జి.బిందుమాధవ్

కర్నూల లీగల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఖైదీలు జైలు జీవితాన్ని ఒక గుణపాఠంగా తీసుకుని సత్ప్రవర్తనతో మెలుగుతూ మంచి పౌరులుగా మారాలని ఎస్పీ జి.బిందుమాధవ్ సూచించారు. మంగళవారం సెక్యూరిటీ కమిటీ రివ్యూ సందర్భంగా పంచలింగాలలోని జిల్లా జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలనుద్దేశించి మాట్లాడుతూ ఖైదీలు జైలు నుంచి విడుదలైన తర్వాత గతాన్ని మరిచి మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన జైలు అధికారులు, రివ్యూ కమిటీతో సమావేశమై ఖైదీల పట్ల అప్రమత్తంగా ఉంటూ వారి కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు.



జిల్లా జైలులో రివ్యూ కమిటిలో ప్రసంగిస్తున్న ఎస్పీ

ఎస్పీతో పాటు రివ్యూ కమిటీ సభ్యులు జిల్లా జైలు సూపరింటెండెంట్ చంద్రశేఖర్, జిల్లా సబ్ జైలు అధికారి డి.నరసింహారెడ్డి, డిప్యూటీ జైలర్ అనిల్ కుమార్‌రెడ్డి, నాగరాజు, సీఐ గుణశేఖర్ బాబు పాల్గొన్నారు.

మహిళా జైలు తనిఖీ

స్థానిక మహిళా జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి మంగళవారం తనిఖీ చేశారు. ఖైదీలకు ఇస్తున్న వసతులను స్వయంగా పరిశీలించి వారితో మాట్లాడారు. 70 సంవత్సరాలు పైబడిన, ప్రాణాంతక వ్యాధులతో అనారోగ్యంతో ఉన్న ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన పంచలింగాలలోని జిల్లా జైలును తనిఖీ చేసి రివ్యూ చేశారు. కార్యక్రమంలో జిల్లా జైలు సూపరింటెండెంట్ బి.చంద్రశేఖర్, వైద్యాధికారి డాక్టర్ జగదీష్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ ఎం.శివరామచంద్రరావు, జైలు విజిటింగ్ న్యాయవాది ఎం.ఆంజనేయులు, పారా లీగల్ వలంటీర్ ఎం.వరలక్ష్మి పాల్గొన్నారు.

ఓర్వకల్లు జాతీయ రహదారిపై ఆటోను ఢీకొన్న లారీ

డ్రైవర్ సహా ఐదుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు

7లో



గాయపడ్డవారిని పరామర్శిస్తున్న కలెక్టర్

ప్రీమియం లిక్కర్ స్టోర్‌కు నోటిఫికేషన్

31 వరకు దరఖాస్తుకు అవకాశం



మాట్లాడుతున్న ఎక్సైజ్ ఈఎస్

కర్నూలు అర్బన్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): నూతన ఎక్సైజ్ విధానం ప్రక్రియలో కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలో ప్రీమియం లిక్కర్ స్టోర్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సందర్భంగా మంగళవారం ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. డిసెంబరు 31వ తేదీలోగా లోపు జిల్లా కార్యాలయంలో దరఖాస్తు రుసుం రూ.15 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఆఫ్‌లైన్ ప్రక్రియలో చెల్లించాలన్నారు. లైసెన్సు కాలపరిమితి ఐదేళ్లు, వార్షిక పన్ను రూ.కోటి, రెండు సంవత్సరాలకు పది శాతం పెరుగుదల ఉంటుందని తెలిపారు. నగర పాలక పరిధిలో ఏర్పాటు చేయబోయే లిక్కర్ స్టోర్‌లో మద్యపానం ఉండదని, బాటిళ్ల మాత్ర మే విక్రయిస్తారన్నారు. గడువు అనంతరం దరఖాస్తులను ప్రభుత్వం నియమించిన మూల్యాంకన కమిటీ పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందన్నారు. ముందస్తు క్లియరెన్సు జారీ అనంతరం ప్రభుత్వం లిక్కర్ షాపు ప్రకటిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సీఐలు రాజేంద్ర ప్రసాద్, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

అడవిలో ఆతిథ్యం అదరహో..!



ప్రకృతి ఒడిలోని బైర్లూటి ఎకో టూరిజం కేంద్రం

- ఆకట్టుకుంటున్న బైర్లూటి ఎకో టూరిజం కేంద్రం
- మధురానుభూతినిచ్చే జంగిల్ సఫారీ
- కనువిందు చేస్తున్న ప్రదేశాలు
- నల్లమల చెంచులే మనకు గైడ్‌లు

ఆత్మకూరు, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): నల్లమల చెంచులు సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఆదివాసీ తెగల్లో ఒకరైన చెంచులు ఒకప్పుడు అమాయకత్వంతో అడవుల్లోనే జీవనం సాగించేవారు. అయితే వీరిని పోటీ ప్రపంచానికి దీటుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వాలు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆశించినంత ఫలితాలు రావట్లేదు. అదే క్రమంలో ఈ ప్రయత్నాలు చెంచుల అస్థిత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని కొంత మంది చెబుతున్నప్పటికీ కాలక్రమంలో అందరిలాగే చెంచుల్లో కూడా మార్పు రావాలన్నది మరికొందరి అభిప్రాయం. ఇందులో భాగంగానే చెంచులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను పెంచే ప్రయత్నాలు నానాటికి జరుగుతూనే ఉన్నాయి. ఇందులో భాగంగానే ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటైన బైర్లూటి ఎకో టూరిజంలో చెంచు గిరిజనులే కీలక పాత్ర వహిస్తున్నారు. ఇక్కడికి వచ్చే పర్యాటకులకు అన్నీ తామై సేవలందిస్తూ ఆతిథ్యంలో అదరహో అనిపిస్తున్నారు. వీరి మర్యాదలను చూసి విదేశీ పర్యటకులు సైతం ఆశ్చర్యానికి లోనవుతున్నారు.



బైర్లూటి టూరిజం ప్రవేశ ద్వారం

అడవుల ప్రాముఖ్యత తెలియాలంటే..

అనుమతులు లేకుండా అడవిలోకి వెళ్లడం చట్టరీత్యా నేరం. అయితే పర్యావరణానికి పర్యాటకులు చేరువైతేనే అడవులు, వాటి ప్రాముఖ్యతను తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇందులో భాగంగానే 2017లో బైర్లూటి సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో 2.5 హెక్టార్ల స్థలాన్ని కేటాయించి రూ.82 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో ఎకో టూరిజం కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ కేంద్రాన్ని మరింతగా అభివృద్ధి చేస్తూ నాలుగు కాటేజీలు, ఆరు టెంటెడ్ గృహాలు, రెండు ఫ్యామిలీ సూట్ రూమ్స్, ఒక రెస్టారెంట్, చలి విముక్తి కోసం ఫైర్ క్యాంప్, నేచర్ స్టడీ సెంటర్, బటర్‌ఫ్లైపార్క్, ఆయుర్వేద వన ప్రదేశం, యోగా కేంద్రం, ధ్యాన మందిరం, పర్యావరణ విద్యా కేంద్రం సిద్ధం చేశారు. అదేవిధంగా చెంచు సాంప్రదాయ క్రీడైన ఆర్చరీ క్రీడా వేదికను ఏర్పాటు చేశారు. పర్యాటక ప్రేమికులు ఆయా కాటేజీల్లో ఒక రోజు బస చేయడంతోపాటు నల్లమల అందాలను వీక్షించేందుకు వీలుగా ప్రత్యేక జంగిల్ సఫారీలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒక రోజు ప్యాకేజీ కింద కాటేజీలకు కాటేజ్ రూమ్స్‌కు రూ.7 వేలు (ఇద్దరికి), ఫ్యామిలీ సూట్ రూమ్స్‌కు రూ.20 వేలు (8మందికి) గా నిర్ధారించారు. ఈ ప్యాకేజీలో భాగంగా ఎకో టూరిజం కేంద్రంలో ఒక రోజు విడిది, అటవీ ప్రాంతంలో సంచారం, ఆహార ఏర్పాట్లన్నింటిని కేంద్రం నిర్వాహకులే భరాయించేలా ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చారు. టెంట్ గృహాల్లో ఏసీ సదుపాయాన్ని కూడా అమర్చారు. రోజంతా ఎకో టూరిజంలో కాలక్షేపం చేసేందుకు అన్ని ఏర్పాట్లను కల్పిస్తున్నారు. కాగా ఈ కేంద్రం నిర్వహణపై డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.నల్లమలజంగిల్‌సఫారీ.కామ్ పేరిట వెబ్‌సైట్ నిర్వహిస్తూ.. ఆన్‌లైన్‌లోనే కాటేజీల బుకింగ్ చేపట్టేలా వెసులుబాటు కల్పించారు. ఈ టూరిజం కేంద్రాన్ని విదేశీయులు కూడా సందర్శిస్తున్నారు.

అందుబాటులో జంగిల్ సఫారీలు

దేశంలోనే అతిపెద్ద టైగర్ రిజర్వు ఫారెస్ట్‌గా పేరుగాంచిన నాగార్జునసాగర్-శ్రీశైలం పెద్దపులుల అభయారణ్యంలోని అరుదైన వృక్షజాతులు, వన్యప్రాణులను వీక్షించేందుకు వీలుగా 18 కి.మీ. జంగిల్ సఫారీలను అందుబాటులోకి తెచ్చింది. ఎకో టూరిజం కేంద్రం వారు ప్రత్యేక ఏర్పాటు చేసే ఓపెన్‌టాప్ వాహనంలో ప్రయాణిస్తూ వన్యప్రాణులు, నల్లమల ప్రకృతి అందాలను వీక్షించవచ్చు. అలాగే అడవుల, వన్యప్రాణుల సంరక్షణకు అటవీ శాఖ చేస్తున్న కృషిని కూడా పర్యాటకులకు తెలియపరిచేలా సఫారీ మార్గాలను రూపొందించారు. ఇదే మార్గంలోనే నల్లమలలోని అతి ప్రాచీన దేవాలయాలు, కోనేర్లు, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి, దివంగత మాజీ ప్రధానీ జవహర్‌లాల్ నెహ్రూ తదితర ప్లాంటేషన్ చేసిన ప్రదేశాలు సందర్శకులను కనువిందు చేస్తాయి. అంతేగాకుండా ఆరు కి.మీ. మేర అటవీ ప్రాంతంలోని కొండలు, గుట్టలు ఎక్కేందుకు వీలుగా ట్రెక్కింగ్ మార్గాన్ని, అటవీ ప్రాంతంలోని భూమి సారుప్యత, వృక్షాలు, పక్షులు, క్రిమికీటకాల తదితర వాటి గురించి తెలుసుకునేందుకు వీలుగా నల్లమలలో నేచర్ వాక్‌ను అందుబాటులో ఉంచారు. ఇది సుమారు మూడు. కి.మీ. దూరం ఉంటుంది. నల్లమల చెంచులే పర్యాటకులకు గైడ్‌లుగా వ్యవహరిస్తారు.



నల్లమలలోని జంగిల్ సఫారీ

ఎకో టూరిజం కేంద్రంలో చెంచులదే కీలక పాత్ర

నిజానికి బైర్లూటి టూరిజం కేంద్రం ఏర్పాటులో పర్యావరణాన్ని పర్యాటకుల చెంతకు తీసుకు రావడంతోపాటు ఇక్కడి చెంచులకు కూడా ఉపాధి కల్పించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే బైర్లూటి ఎకో టూరిజంలో సుమారు 24 మంది స్థానిక చెంచులు ఉపాధి పొందుతున్నారు. వీరిలో 14 మంది మహిళలు, పది మంది పురుషులు పని చేస్తున్నారు. ప్రత్యేకించి రూమ్ క్లీనింగ్, గార్డెన్ మెయింటెనెన్స్, డ్రైవింగ్, టూరిస్ట్ గైడ్, జంగిల్ సఫారీ తదితర పనులు చేస్తూ ఉపాధిలో రాణిస్తున్నారు. అంతేగాకుండా బైర్లూటి ఎకో టూరిజం కేంద్రానికి వచ్చే పర్యాటకులకు అతిథి మర్యాదలతో కూడిన సేవలు అందిస్తున్నారు. అంతేకాదు అక్కడికి వచ్చే పర్యాటకులు చెంచుల వెదురుతో చేసే వివిధ రకాల ప్రతిమలను అటవీ శాఖ విక్రయిస్తోంది. తద్వారా మరికొంత మందికి ఉపాధి లభిస్తోంది. కాగా ఉపాధిలో ఎక్కువ మందికి అవకాశం కల్పించేలా 15రోజుల చొప్పున విధులు కేటాయిస్తున్నారు. అలాగే వారానికి ఒక సెలవును మంజూరు చేస్తారు. దీని ప్రకారమే వివిధ పనులు చేసే చెంచులకు 15 రోజులకు రూ.6800 వేతనం చెల్లిస్తున్నారు. అదే క్రమంలో డ్రైవింగ్, సెక్యూరిటీ ఇతర విధులు నిర్వహించే వారికి రూ.10 వేల నుంచి రూ.16 వేల వరకు వేతనాలను ఇస్తున్నారు. ప్రస్తుతం ఎకో టూరిజం కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసే ఆలోచనలు అటవీ శాఖ అధికారులు ఉన్నారు. ఇదే జరిగితే మరికొంత మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి.

బైర్లూటి ఎకో టూరిజంతో మంచి ఫలితాలు సాధించాం



అనుకున్నట్లుగానే బైర్లూటి ఎకో టూరిజం కేంద్రం ఏర్పాటుతో ఇప్పటి వరకు చక్కటి ఫలితాలను సాధించాం. వీకెండ్స్‌లో వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా తరలివస్తున్నారు. అంతేకాదు పలు సందర్భాల్లో విదేశీయులు కూడా ఇక్కడికి వచ్చి ప్రకృతితో కూడిన ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తున్నారు. అదే క్రమంలో వీరికి నల్లమల చెంచులే అతిథి మర్యాదలతో చక్కటి సేవలు అందిస్తున్నారు. ఒకింత చెంచుల్లో ఇది సరికొత్త అధ్యాయానికి దోహదపడుతోంది. ఉపాధి అవకాశాలు పెరగడం వల్ల చెంచుల జీవన ప్రమాణాలు కూడా వృద్ధి చెందే అవకాశం ఉంది. ఎకో టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేసే ఆలోచనలో ఉన్నాం. అదే జరిగితే మరికొంత మంది చెంచులకు ఉపాధి పెరిగే అవకాశం ఉంటుంది.

- వి.సాయిబాబా, డిప్యూటీ డైరెక్టర్, ఆత్మకూరు టైగర్ ప్రాజెక్ట్



నల్లమల అభయారణ్యంలోని పెయిడ్ కాటేజీ

పత్తి ధర క్వింటాలు రూ.7,234

రేపు పత్తి క్రయవిక్రయాలు జరగవు



ఆదోని అగ్రికల్చర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధరలు గత వారం రోజులుగా స్థిరంగా ఉన్నాయి. మంగళవారం పత్తి ధర క్వింటాలు గరిష్ఠంగా రూ.7234 పలికింది. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే రూ.350తక్కువ ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. చాలామంది రైతులు ధర పెరుగుతుందని ఆశించి ఇళ్లలో నిలువ ఉంచుకున్నారు. ధరలు స్థిరంగా ఉండటంతో నిరాశ చెందుతున్నారు. 4277 క్వింటాళ్ల పత్తి విక్రయానికి రాగా వాటి కనిష్ఠ ధర రూ.4360, గరిష్ఠ ధర రూ.7234, మధ్య ధర రూ. 7089 పలికింది.

ఈనెల 19న మార్కెట్ యార్డుల్లో పత్తి దిగుబడుల క్రయవిక్రయాలు జరగవని మార్కెట్ యార్డ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కాటన్ మర్చంట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఉండడం వల్ల పత్తి వ్యాపారులు తాము విక్రయాలు జరుపలేమని సెలవు ప్రకటించాలని కోరారన్నారు. దీంతో రైతులు తమ పత్తిని మార్కెట్ కమిటీకి అమ్ముకోవడానికి తీసుకురావద్దని కోరారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు: కలెక్టర్

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. మంగళవారం నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాన్ని కమిటీ చైర్మన్, కలెక్టర్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో జరిగే 10వ, 12వ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించేలా తీర్చిదిద్దాలని సూచించారు. పాఠశాల మైదానంలో క్రీడా కోర్టులు ఏర్పాటు చేయాలన్నారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ర్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. ఒకేషనల్ కోర్సు ల్యాబ్ మంజూరైనందున ఇందుకు సంబంధించి పరిపాలన ఆమోదం కోరుతూ ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ పాయల్ ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యాలయ ప్రగతికి మేనేజ్‌మెంట్ కమిటీ అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. అంతకు ముందు కేంద్రీయ విద్యాలయానికి చేరుకున్న కలెక్టర్‌కు విద్యాలయ్ ఎన్‌సీసీ స్కౌట్స్ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాసరెడ్డి, పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సి.శ్రీనివాసరావు, కేంద్రీయ విద్యాలయ సిబ్బంది ఆంజనేయులు, హిమబిందు, నూర్‌బాషా, షేక్షావలి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

సంక్రాంతి నాటికి గుంతల రహిత రాష్ట్రంగా ఏపీ

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- ఆర్‌అండ్‌బీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



బనగానపల్లె, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి నాటికి గుంతల రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బనగానపల్లెలోని మంత్రి కార్యాలయం నుంచి ఆర్‌అండ్‌బీ రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉండి అత్యంత శ్రద్ధతో పనిచేసి, ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల్లో గుంతలు పూడ్చడానికి నెల రోజుల వ్యవధి మాత్రమే ఉందని, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వెనుకబడిన జిల్లాల్లో అధికారులు చొరవ తీసుకొని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఫిర్యాదుల స్వీకరణకు స్పెషల్ డెస్కులు

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఫిర్యాదు స్వీకరణకు స్పెషల్ డెస్కులు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ పి. రంజిత్‌బాషా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం శాఖ ఆధ్వర్యంలో దేశమంతటా ఈ నెల 19 నుంచి 24వరకు గుడ్ గవర్నెన్స్ వీక్ - గ్రామాల వైపు పరిపాలన (ప్రశాసన్ గావోం కి ఓర్) నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు స్పెషల్ డెస్కులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో, డివిజనల్ స్థాయిలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో, పత్తికొండ ఆర్డీవో కార్యాలయంలో, కర్నూలు ఆర్డీవో కార్యాలయంలో, మండల స్థాయిలో ప్రతి ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ డెస్కులను ఏర్పాటు చేసి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించాలన్నారు. అదేవిధంగా ఈ నెల 23న సుపరిపాలన అంశంపై జిల్లా స్థాయిలో వర్క్‌షాపు నిర్వహించాలని డీఆర్వోను ఆదేశించారు.

మాతా సేవల బలోపేతానికి కిల్కారీ విధానం

- డీఎంహెచ్‌వో డాక్టర్ ఎల్.భాస్కర్



కిల్కారీ పోస్టర్‌ను విడుదల చేస్తున్న డీఎంహెచ్‌వో

కర్నూలు హాస్పిటల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మాతా శిశు సేవల బలోపేతం చేసేందుకు కిల్కారీ మెసేజ్ విధానాన్ని వైద్య ఆరోగ్య శాఖలో ప్రారంభిస్తున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ ఎల్.భాస్కర్ తెలిపారు. మంగళవారం కిల్కారీ మెసేజ్ విధానంపై పీహెచ్‌సీ, అర్బన్ హెల్త్ సెంటర్ల ఆశా నోడల్ ఆఫీసర్ల శిక్షణ ఇచ్చారు. ఈ విధానంలో గర్భిణులకు నాల్గవ నెల నుంచి కాన్పు తర్వాత సంవత్సరం వరకు వారానికోసారి 72 వారాలు రెండు నిమిషాల వాయిస్ మెసేజ్ 01244451660 నెంబరు నుంచి వస్తుందని డీఎంహెచ్‌వో వివరించారు. ఏదైనా కారణం వల్ల గర్భిణి ఆ వాయిస్ మెసేజ్ వినలేకపోయిన తర్వాత 14423 నెంబరుకు కాల్ చేసి వాయిస్ మేసేజ్‌ను వినడానికి అవకాశముందన్నారు. ఈ కాల్స్ పూర్తిగా ఉచితమని, ఎలాంటి చార్జెస్ ఉండవని తెలిపారు. కిల్కారీ ప్రోగ్రాం రీజనల్ కోఆర్డినేటర్ కీర్తి మాట్లాడుతూ మాతృ, శిశు ఆరోగ్య సేవలు, టీకాలు, కుటుంబ నియంత్రణ సేవలు గురించి సలహాలు, సూచనలు, ప్రీ రికార్డెడ్ వాయిస్ మేసేజ్ రూపంలో వస్తాయన్నారు. ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో గర్భిణుల ఫోన్ నెంబర్ అప్‌లోడు చేయాలన్నారు. శిక్షణలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.నాగప్రసాద్, ఆర్‌బీఎస్‌కే పీవో హేమలత, డీపీహెచ్‌ఓన్‌వో అన్నపూర్ణ, డెమో శ్రీనివాసులు, ఎస్‌వో మేమ సుందరం, జిల్లా కమ్యూనిటీ మొబలైజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

అహోబిలంలో సందడి చేసిన మంచు మనోజ్

- స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న మనోజ్, మౌనిక దంపతులు

ఆళ్లగడ్డ(శిరివెళ్ల), డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి) : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో సినీ హీరో మంచు మనోజ్ తన కుటుంబంతో మంగళవారం సందడి చేశారు. భార్య భూమా మౌనికతో కలిసి ఎగువ అహోబిలం చేరుకున్న మంచు మనోజ్‌కు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఎగువ అహోబిలంలోని ఉగ్ర నృసింహస్వామి, చెంచులక్ష్మీ అమ్మవారిని మనోజ్ దంపతులు దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి అశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు. అహోబిలం ప్రకృతి అందాలను తిలకిస్తూ ఆలయ చరిత్రను వారు తెలుసుకున్నారు. అనంతరం మంచు మనోజ్ విలేకరులతో మాట్లాడు తూ.. మొట్ట మొదటిసారి అహోబిలం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని ఇచ్చిందన్నారు. అత్త భూ మా శోభా నాగిరెడ్డి జయంతి సందర్భంగా మా కూమార్తె దేవసేన శోభను మొదటిసారి ఆళ్లగడ్డకు తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. ఎంతో భారంతో వచ్చినప్పటికీ.. మహిమాన్వితుడైన అహోబిలేసుడిని దర్శించుకోగానే మనశ్శాంతిగా ఉందన్నారు. భైరవం, మిరాయి అనే సినిమాలతో ఇండస్ట్రీలోకి కమ్ బ్యాక్ ఇస్తున్న ట్లు సినీ హీరో మంచు మనోజ్ వెల్లడించారు.



అహోబిలంలో దర్శనం అనంతరం బయటకు వస్తున్న మంచు మనోజ్ దంపతులు

వైనాట్ 175 అన్న జగన్ ఎక్కడ..!

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు పి.తిక్కారెడ్డి

ఎమ్మిగనూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): వైనాట్-175 అన్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పులివెందులలో సాగు నీటి సంఘాల ఎన్నికలకు నామినేషన్లు వేసుకోలేని దుస్థితికి వచ్చారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మిగనూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంత దారుణమైన పరిస్థితి ఏ రాజకీయ పార్టీకి రాలేదన్నారు. సాగు నీటి సంఘాలు, డీసీ ఎన్నికల్లో నేడు అన్ని స్థానాల్లో కూడా టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఉనికి కోసమే వైసీపీ నాయకులు అక్కడక్కడా అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. దౌర్జన్యం చేయడమే జగన్ పేటెంట్ హక్కు అని ఎద్దేవా చేశారు. దౌర్జన్యాలు చేయడం వైసీపీ నాయకులకే చెల్లిందని అన్నారు. ఈ కారణంగానే గత ఎన్నికల్లో వైసీపీ నాయకులను ప్రజలు ఘోరంగా ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తప్పకుండా నెరవేరుస్తారన్నారు. అధికారంలో ఉన్న సమయంలో జగన్ ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేశారని తెలిపారు. హామీలు అమలు చేయలేదని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌పైన బురదజల్లే కార్యక్రమాన్ని మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని, దాన్ని మరచి పోయి వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. వీలైతే ప్రభుత్వానికి మంచి సలహాలు ఇవ్వాలని, అదీ చేతకాకుంటే సైలెంట్‌గా ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలని అన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, కోసిగి నాయకులు భరద్వాజశెట్టి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ఎన్నికల్లో పట్టు నిలుపుకున్న మంత్రి



ఏకగ్రీవంగా ఎన్నికైన నంద్యాల డీసీలు

గోస్పాడు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల ఎన్నికల్లో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పట్టు నిలుపుకున్నారు. నంద్యాల నియోజకవర్గంలోని మూడు డీసీ చైర్మన్ స్థానాలు ఫరూక్ వర్గానికే దక్కాయి. 4వ డీసీగా కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి, 5వ డీసీగా చాబోలు ఇలియాస్, 6వ డీసీగా శీలం భాస్కరరెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, మీదివేముల సుదర్శన్‌రెడ్డి, పంజుగల చంద్రశేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారి విశ్వనాథం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌లో నంద్యాల డీసీలు కీలకం : కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఎన్నికలో డీసీలు కీలకం కానున్నారు. కేసీసీకు మొత్తం 14 డీసీలు ఉండగా ఉమ్మడి కర్నూలు జిల్లాకు ఆరుగురు ఉన్నారు. అయితే నంద్యాల జిల్లాలో ఏడుగురు ఉండటంతో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పదవి నంద్యాల జిల్లాకే అవకాశాలు ఉన్నాయి.

సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి: జేసీ

రుద్రవవరం, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సివిల్ సప్లయ్ గోడౌన్ నుంచి సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీచరణ్ అన్నారు. మంగళవారం రుద్రవరంలో కొత్తగా ఏర్పాటు చేసి సివిల్ సప్లయ్ గోడౌన్‌ను తనిఖీ చేశారు. గోడౌన్‌లో సరుకులన్నింటిలో భాగం గా బస్తాలను లెక్కించారు. స్టాక్ పాయింట్ రికార్డులు సక్రమంగా ప్రతి నెలా అప్‌డేట్‌గా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పౌర సరఫరాల కార్యాలయం నుంచి సమాచా రం ఉండాలన్నారు. అలాగే యలవతల గ్రామ సమీపంలో పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ మల్లికార్జున రావు, సివిల్ సప్లయ్ గోడౌన్ ఇన్‌చార్జి నాగాంజనేయులు ఉన్నారు.



సివిల్ గోడౌన్‌లో రేషన్ బస్తాలను తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీచరణ్

జోరుగా కర్ణాటక మద్యం

కోసిగి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం నియోజకవర్గంలో అక్రమ కర్ణాటక మద్యం ఏరులై పారుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు నాయకులు, కార్యకర్తలు కర్ణాటక నుంచి మద్యం అక్రమంగా తరలించి జేబులు నింపుకున్నారు. గతంలో అమ్ముతున్న వారే కూటమి ప్రభుత్వంలో కూడా కర్ణాటక మద్యం యథేచ్ఛగా విక్రయాలు సాగిస్తుండడం గమనార్హం. కోసిగి, కౌతాళం మండలాలకు తుంగభద్ర నది అవతలనే కర్ణాటక బార్డర్ ఉండటంతో పుట్టిల ద్వారా రాత్రి సమయాల్లో నదీతీర గ్రామాల్లో రవాణా సరఫరా జరుగుతోంది. మంత్రాలయం నియోజకవర్గంలో ఈ ఆరు నెలల్లో సుమారు రూ.15 లక్షల మేర అక్రమ మద్యం పట్టుబడిందంటే రవాణా ఎలా సాగుతుందో తెలుసుకోవచ్చు. సుమారు 250 మందిపై కర్ణాటక మద్యం అక్రమ రవాణ దాడుల్లో కేసులు నమోదయ్యాయి.


ఉరుకుంద పుణ్యక్షేత్రంలో కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు

నిఘా ఉంచి కేసులు నమోదు చేస్తున్నాం

కర్ణాటక మద్యం ఎక్కడి నుంచి ఎక్కడెక్కడ సరఫరా జరుగుతుందో.. దాడులు చేసి కట్టడి చేస్తాం. అక్రమ మద్యం తరలించి విక్రయించే వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్ చేస్తున్నాం. కర్ణాటక మద్యం తరలించే వారిపై వ్యవహరిస్తున్నాం పదే పదే అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడితే వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తాం. - **భార్గవ్‌రెడ్డి, కోసిగి ఎక్సైజ్ సీఐ**



- కోసిగి మండలంలో కడిదొడ్డి, కందుకూరు, తుమ్మిగనూరు, కోల్‌మాన్‌పేట, దుద్ది, ఆర్లబండ, వందగల్లు, పెద్దభోంపల్లి, చిన్నభోంపల్లి, బెళగల్, చిర్తనకల్, మూగలదొడ్డి, సాతనూరు, ఆగసనూరు తదితర గ్రామాల్లో కర్ణాటక మద్యం విక్రయాలు ఎక్కువగా సాగుతున్నాయి.
- కౌతాళం మండలంలో నదిచాగి, గుడికంబాలి, మరళి, హాల్వి, బాపురం, బదినేహాల్, మల్లన్నహట్టి తదితర గ్రామాల్లో కర్ణాటక మద్యం పుష్కలంగా లభిస్తోంది.
- పెద్దకడుబూరు మండలంలో పెద్దకడుబూరు, చిన్నకడుబూరు, మురవణి, కంబదహాల్, జాలవాడి, హనుమాపురం, బసలదొడ్డి, పీకలబెట్ట, గవిగట్టు గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.
- మంత్రాలయం మండలంలో మంత్రాలయం, మాధవరం, తుంగభద్ర, చిలకలడోన, చెట్నిపల్లి, మాలపల్లి, సుంకేశ్వరి, లక్ష్మారి, తదితర గ్రామాల్లోనూ కర్ణాటక మద్యం విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి.



స్వాధీనం చేసుకున్న మద్యం, నిందితులతో కోసిగి పోలీసులు

'కపటి' కేసులో నిందితుల అరెస్టు

- నేడు డోన్ కోర్టుకు తరలింపు

ఆదోని రూరల్ డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కపటి గ్రామంలో బీజేపీ నాయకుడు ఈరన్న కుటుంబంపై దాడికేసులో నిందితులను ఇస్వీ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్.ఐ నాగేంద్ర తెలిపిన మేరకు.. గత శనివారం రాత్రి ఈరన్న, అతని భార్య రాధమ్మ, ఇద్దరు బిడ్డలపై అదే గ్రామానికి చెందిన బోయ ఈరమ్మ, వెంకటేశులు, వెంకటస్వామి, గోవిందరాజులు, రవి, తిరుమల, వీరేష్, గిడ్డయ్య గొడ్డలి, ఇనుపరాడ్‌లతో దాడి చేశారు. బాధితురాలు రాధమ్మ ఫిర్యాదు మేరకు 8మందిపై సెక్షన్ 109 బీఎన్ఎస్ యాక్టు కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. నిందితులను మంగళవారం సాయంత్రం ఆదోని-ఎమ్మిగనూరు బైపాస్‌లోని కపటి క్రాస్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఆదోనిలో న్యాయాధికారి అందుబాటులో లేకపోవడంతో వీరిని బుధవారం డోన్ కోర్టుకు తరలిస్తాం. గ్రామంలో పోలిస్ పికెటింగ్ ఏర్పాటు చేశామని ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా తీవ్రంగా గాయపడ్డ ఈరన్న కర్నూలు ఆసుపత్రిలో అతని భార్య రాధమ్మ, బిడ్డలు ఆదోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

నిందితుల అరెస్టు

పాణ్యం, డిసెంబరు17 (ఆంధ్రజ్యోతి): చోరీ కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ నరేంద్రకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని పిన్నాపురం పరిధిలోని సోలార్ ప్రాజెక్టులో ఈనెల 9న కాపర్ చోరీ అయినట్లు కేసు నమోదైందన్నారు. సోలార్ ప్రాజెక్టులోని 3200ల కాపర్ తీగెలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. నిందితులు పిన్నాపురానికి చెందిన తలారి మహేంద్ర, పోలూరు ఎల్లయ్య, శీలం మహేశ్, నంద్యాల వీసీ కాలనీకి చెందిన షేక్ ఫరూక్, చుక్క పేటకు చెందిన ఇళకల మధు, నందమూరి నగర్‌కు చెందిన షేక్ అక్బర్‌బాషాలను అరెస్టు చేసి కోవెలకుంట్ల న్యాయ స్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 240 కిలోల కాపర్, ఆటో, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయం పక్కన గల గుజ్రీ షాపులో కాపర్‌ను అమ్మినట్లు తెలిపారు. అమ్మిన నగదు రూ. 1. 60 లక్షలను చోరీ నిందితులకు ఫోన్‌పే చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ కిరణ్‌కుమార్ రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

నందికొట్కూరు రూరల్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొణిదేల గ్రామంలో పురుగుల మందు తాగి మల్లికార్జున(25) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. నందికొట్కూరు ఎస్ఐ చంద్ర శేఖర్, గ్రామస్థులు తెలిపిన వివరాలివీ.. మల్లికార్జున అనే యువకుడు మద్యానికి బానిసై మతిస్థిమితం లేకుండా తిరుగుతూ ఉండేవాడు. మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. తల్లిదండ్రులు శ్రీశైలంలో పని చేసుకొని జీవనం సాగిస్తున్నారు. యువకుడి తండ్రి తిరుపాలు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అప్పుల బాధతో రైతు మృతి

సి.బెళగల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముడుమాల గ్రామానికి రైతు మద్దిలేటి(46) అప్పుల బాధతో మంగళవారం మృతి చెందాడు. మద్దిలేటి తనకు ఉన్న ఎకార పొలంతోపాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని మిరప, పత్తి, ఉల్లి, మొక్కజొన్న పంటలను సాగు చేస్తూ జీవనం కొసాగిస్తుండేవాడు. అయితే గత 5 సంవత్సరాల నుంచి పంట పెట్టుబడులకు తెచ్చిన రూ.10 లక్షలకు పైగా అప్పులు పెరిగిపోయాయి. ఎలా చెల్లించాలో అర్థంగాక కుటుంబ సభ్యులతో కలిసి మదన పడుతూ ఉండేవాడే. ఈ క్రమంలోనే పొలంలో పని చేస్తుండగా ఉన్నపాటున కుప్పకూలాడు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య ఏసుమణి, ఇద్దరు కుమార్లు, కూతురు ఉన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం టీడీపీ ఉపాధ్యక్షుడు నాగరాజు కుటుంబాన్ని కోరారు. పౌలు, భాస్కర్, రంగన్న, రాముడు పాల్గొన్నారు.

ప్రేమ జంటపై వేట కొడవళ్లతో దాడి

- పారిపోయిన ప్రియురాలు
- ప్రియుడికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు

గోనెగండ్ల, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రేమ జంటపై యువతి బంధువులు వేట కొడవళ్లతో దాడి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఎమ్మిగనూరుకు చెందిన అరవిందు రెండేళ్లుగా ఓ యువ తిని ప్రేమిస్తున్నాడు. ఇద్దరి మధ్య కొంతకాలంగా ప్రేమ వ్యవహారం సాగుతోంది. యువతి ప్రవర్తనపై అనుమానం రావడంతో కుటుంబ సభ్యులు ఆమె కదలికలపై దృష్టి పెట్టారు. మంగళవారం అరవిందు,యువతితో కలిసి గాజులదిన్నె ప్రాజెక్ట్ వద్ద ఉన్న ఎల్లెల్సీ పరిసరాల్లోకి వెళ్లారు. అక్కడ రహస్య ప్రదేశంలో ఉన్న వారిపై వేట కొడవళ్లతో దాడి చేశారు. యువతి పారిపోగా, అరవిందుపై కొడవళ్లతో దాడి చేశారు. అరవిందు కాపాడండి అంటు కేకలు వేయడంతో సమీపంలో ఉన్న రైతులు రాళ్లతో దాడి చేయడంతో వారు పారిపోయారు. అరవిందుకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు బాధితుడిని కర్నూలు అసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

గొర్రెల కాపరి దారుణ హత్య



మృతుడు అశ్రఫ్‌వలి, నిందితుడు షేక్ షఫి(ఫైల్)

ఆత్మకూరు రూరల్, డిసెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): మండంలోని ఇందిరేశ్వరం గ్రామంలో దారుణ హత్య జరిగింది. ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన అశ్రఫ్ వలి (35)అనే వ్యక్తిని అతని సమీప బంధు వైన షేక్ షఫి గొడ్డలితో నరికి చంపాడు. ఆత్మకూరు సీఐ రాము వివరాల మేరకు.. గ్రామానికి చెందిన అశ్రఫ్ వలి, శ్రీపతిరావు పేట గ్రామానికి చెందిన షేక్ షఫిలు ఇద్దరు వరుసకు బావామరుదులు. వృత్తిరీత్యా ఇద్దరు గొర్రెల కాపరులు. కలిసే గొర్రెలు మేపుకునేవారు. మనస్పర్థల కారణంగా వారం రోజులుగా గొర్రెలను వేరు వేరుగా మేపుకుంటున్నారు. కాగా సోమవారం ఇద్దరు ఇందిరేశ్వరం చెంచు గూడెం వద్ద గొర్రెలను మేపుకునేందుకు వెళ్లారు. కాపలా విష యంలో ఇద్దరికి వాగ్వావాదం చోటుచేసుకుంది. అనంతరం నిదిస్తున్న అశ్రఫ్ వలిని షేక్ షఫి గొడ్డలితో దాడి చేసి చంపాడు. బంధువుల సమాచారం మేరకు మంగళవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో చదివే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇస్తూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఉత్తర్వులు మంగళవారం జారీ చేశారు. ఈ ఉత్తర్వులు పకడ్బందీగా అమలు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. వివిద జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి మేరకు కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో అమలయ్యేలా చూడాలని డీఈవోలు, ఎంఈవోలు, డీఈవో శ్యామ్యూల్ పాల్‌కు సూచించారు.

ఏపీయూడబ్ల్యూజే హర్షం

కర్నూలు కల్చరల్: ప్రైవేటు, కార్పొరేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇస్తూ కలెక్టర్ పి. రంజిత్ బాషా, డీఈవో శామ్యూల్ పాల్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ఐజేయూ సభ్యులు గోరంట్ల కొండప్ప, కే నాగరాజు, ఏపీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసగౌడ్, నాయకులు ఎన్‌వీ సుబ్బయ్య, కృష్ణారెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశా రు. ప్రైవేటు, కార్పొరేట్, ఎయిడెడ్ స్కూళ్లలో జర్నలిస్టుల పిల్లలకు మొత్తం ఫీజులో 50 శాతం రాయితీ కోసం ఏపీయూడబ్ల్యూజే మొదటి నుంచి డిమాండ్ చేస్తోందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, డీఈఓలకు కృతజ్ఞతలు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో యూనియన్ నాయకులు బి. సుంకన్న, అంజి, హరికిషన్, మధుసూదనగౌడ్, హుస్సేన్, దస్తగిరి, అవినాష్, శివరాజ్‌కుమార్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

ఆటోను ఢీకొన్న లారీ

- ఓర్వకల్లు జాతీయ రహదారిపై రోడ్డుప్రమాదం
- డ్రైవర్ సహా ఐదుగురికి తీవ్ర గాయాలు


సంఘటనా స్థలంలో విద్యార్థుల తల్లిదండ్రులు

ఓర్వకల్లు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులతో వెళుతున్న ఓ ఆటోను లారీ ఢీకొట్టడంతో విద్యార్థులకు గాయాల య్యాయి. జాతీయ రహదారి-40పై స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని శేషయ్య హోటల్ ఎదురుగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని కన్నమడకల గ్రామానికి చెందిన వడ్డె స్వాములు ప్రతి రోజూ విద్యార్థులను తన ఆటోలో మోడల్ స్కూల్‌కు తీసుకెళుతుంటాడు. రోజు మాదిరి మంగళవారం ఉదయం విద్యార్థులను తీసుకెళు తున్న సమయంలో ముందు వెళుతున్న ట్రాక్టర్‌ను అధిగమించేందుకు ఆటోను కుడి వైపుకు తిప్పాడు. అదే సమయంలో కర్నూలు వైపు వెళుతున్న లారీ ఆటోను వెనుక నుంచి ఢీకొనడంతో ఆటో బోల్తా పడింది. విద్యార్థులతోపాటు బ్యాగులు చెల్లాచె దురుగా పడిపోయాయి. ప్రమాద విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదం డ్రులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని స్థాని కుల సహాయంతో క్షతగాత్రులను 108లో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇంటర్ విద్యార్థి సుమంత్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. విద్యార్థులను మోడల్ స్కూల్ వద్ద నుంచి తీసుకొచ్చే క్రమంలో స్కూల్ ఆటో లన్నీ నిత్యం వ్యతిరేక మార్గంలో హైవేపై వస్తున్నాయని, దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. జాతీయ రహదారి పక్కన సర్వీసు రోడ్లు పూర్తి చేయడంలో ఎన్‌హెచ్ఏఐ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే చాలా వరకు ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తు న్నారు. ఘటనా స్థలాన్ని ఓర్వకల్లు ఎంఈవో ఓంకార్ యాదవ్ ప్రమాదంపై స్థానికులను విచారించారు. ఓర్వకల్లు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ప్రమాదానికి గురైన ఆటో

విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే, అధికారులు

విద్యార్థులను ఎమ్మెల్యే గౌరు చరిత, కలెక్టర్ రంజిత్ బాషా, జేసీ డా.నవ్య, ట్రైనీ కలెక్టర్ కళ్యాణి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఆర్డీవో సందీప్ కుమార్, డీఈవో శ్యామ్యూల్ పాల్, రూరల్ సీఐ చంద్ర బాబు నాయుడు, ఓర్వకల్లు ఎస్ఐ సునీల్ కుమార్ పరామర్శించారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను, ఆటో డ్రైవర్ ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తూ వైద్య సేవలందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.



విద్యార్థులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత, మాజీ ఎమ్మెల్యే కాటసాని

ప్రశ్నించే గొంతుక వైఎస్ షర్మిల

- డీసీసీ అధ్వర్యంలో జన్మదిన వేడుకలు


కర్నూలులో కేక్ కట్ చేస్తున్న మురళీకృష్ణ


వృద్ధులకు కేక్ పంచుతున్న నరసింహయాదవ్

కర్నూలు అర్బన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ప్రజా గొంతుక అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల పక్కన ఉన్న హోం ఆఫ్ హోప్ అనాథ ఆశ్రమంలో షర్మిల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి చిన్నారులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు సుబ్రహ్మణ్యం, సాయికృష్ణ, ప్రతా పరెడ్డి, మల్లేశ్వరీ, ప్రమీల పాల్గొన్నారు.

నంద్యాల డీసీసీ ఆధ్వర్యంలో..

పాణ్యం నియోజకవర్గంలోని 19వ వార్డులోని శిరిడి సాయి వృద్ధాశ్రమంలో నంద్యాల డీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు జె.లక్ష్మీనరసింహ యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు జరిగాయి. వృద్ధుల నడుమ కేక్ కట్ చేశారు. నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఎవరికైనా సమస్య వస్తే తనకు ఒక్క ఫోన్ కాల్ చేస్తే వెంటనే స్పంది స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రజాక్ వలి, జాకీర్ హుస్సేన్, పీసీసీ సభ్యుడు పఠాన్ హబీబ్ ఖాన్, విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో 378 అర్జీలు

- జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మంగళవారం 27 గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 378 అర్జీలు స్వీకరించామని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ అన్నారు. గోనెగండ్ల మండలంలోని ఆల్వాల్ గ్రామంలో 37, నందవరం మండలంలోని ధర్మాపురం గ్రామంలో 1, ఎమ్మిగనూరు మండలంలోని దివ్విబెట్ట గ్రామంలో 9, కోసిగి మండలంలోని భీంపల్లి గ్రామంలో 37, మంత్రాలయం మండలంలోని మాలపల్లి గ్రామంలో 13, పెద్దకడుబూరు మండలంలోని చిన్నకడుబూరు గ్రామంలో 2, ఆదోని మండలంలోని పెసలబండగ్రామంలో 9, సుల్తానాపురం గ్రామంలో 3, హొళగుంద మండలంలోని పాండవగల్లు గ్రామంలో 11, కౌతాళం మండలంలోని ఉప్పరల్ల గ్రామంలో 13, కుంతలహాల్‌లో 10 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

కర్నూలు రెవెన్యూ డివిజన్‌లోని ఓర్వకల్లు మండలం ఉప్పల పాడులో 10, కల్లూరులో 18, వెల్దుర్తి మండలంలోని పుల్లగుమ్మిలో 10, కోడుమూరు మండలం ముడుమలకకుర్తి గ్రామంలో 26, కర్నూలు రూరల్‌లోని పి.రుద్రవరంలో 47, గూడూరు మండలంలోని పొన్నకల్లులో 7, సి.బెళగల్ మండలంలోని పలుకుదొడ్డి గ్రామంలో 8, పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లోని పత్తి కొండ మండలం నలకదొడ్డి గ్రామంలో 15, క్రిష్ణగిరి మండలంలోని కటారి కొండలో 9, మద్దికెర వెస్ట్‌లో 14, ఆలూరు మండలంలోని కురుకుంద గ్రామంలో 17, చిప్పగిరి మండలంలోని గుమ్మనూ రులో 14, ఆస్పరి మండలంలోని జోహరాపురంలో 9, హాలహర్వి మండలంలో చింతకుంట గ్రామంలో 15, సిరుగాపురంలో 4, దేవనకొండ మండలంలో నల్లచెలిమలలో 10 అర్జీలు స్వీకరించామని చెప్పారు. ఇందులో అసైన్మెంట్ భూములకు సంబంధించినవి 25, అసైన్‌మెంట్ హౌస్ సైట్స్‌కు సంబంధించి 5, అసైన్‌మెంట్ గవర్నమెంట్ ల్యాండ్స్ 5, రీసర్వేకు 41, మీసేవా గ్రీవెన్స్ 2, ఇనాం భూములకు 5, భూసేకరణపై ఫిర్యా దులకు సంబంధించినవి 3, ఆర్‌వోఆర్ కేసులకు 229, మిగతావి 52, దారి వివా దాలకు సంబంధించి 2 అర్జీలు వచ్చాయని వెల్లడించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

- రూ.31.40 లక్షలు స్వాధీనం, రెండు కార్లు, 40 సెల్ ఫోన్లు సీజ్

కర్నూలు క్రైం, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నగరంలో పేకాట స్థావరంపై పోలీసులు మూకుమ్మడి దాడులు నిర్వహించారు. డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో నలుగురు సీఐలు, పది మంది ఎస్ఐలు, 20 మంది దాకా స్పెషల్ పార్టీ బృందాలు మంగళవారం రాత్రి బుధవారపేటలో ఉన్న అసదుల్లాకు చెందిన పేకాట స్థావరంపైన ఈ దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో 31 మంది జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకోగా ఆరుగురు పరారయ్యారు. వీరి నుంచి రూ.31.40 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచే అసదుల్లాకు చెందిన ఈ స్థావరంలో పేకాట నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. ఈ స్థావరాన్ని ఆర్గనైజర్లు సయ్యద్, రవిలు నిర్వహిస్తున్నారు. సయ్యద్ అసదుల్లా పోలీసులకు చిక్కగా.. రవి పరారయ్యాడు. నంద్యాల, శిరివెళ్ల, గుత్తి తదితర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి పేకాట ఆడుతున్నట్లుగా పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిని డీఎస్పీ కార్యాలయానికి తరలించారు. నిందితుల నుంచి 2 కార్లు, 40 సెల్‌ఫోన్లు సీజ్ చేసినట్లు డీఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలి

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల ఖాళీ స్థానాల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌లను నియమించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయ రాజు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా ఎస్‌జీటీ, ఎస్‌ఏ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ విషయంపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళామని అన్నారు. జిల్లాలో అన్ని యాజమాన్యాలలో దాదాపు మూడు వేలు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అకాడమిక్ ఇయర్ అంతా ఎటువంటి ప్రత్యామ్నాయ ఏర్పాటు లేకుండా ముగిసి పోతుందన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్నాయని, డీఎస్సీ నియామకాలు జరిగే వరకు వెంటనే అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని కోరారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థలోని ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులు చేపట్టిన సమ్మె 9వ రోజుకు చేరింది. మంగళవారం నగర పాలక కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మనోహర్, నగరాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జ్ఞానమ్మ, షేక్షావలి పాల్గొన్నారు.

సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయాలి



జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న గ్రామస్థులు, నాయకులు

ఓర్వకల్లు, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లులో జాతీయ రహదారి ఇరువైపులా సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఓర్వకల్లులో మోడల్ స్కూల్ వెళ్లే విద్యార్థులు ఆటోను లారీ ఢీకొనడంతో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. సర్వీసు రోడ్లు వేయాలని అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. విద్యార్థులకు గాయాలు కావడంతో జాతీయ రహదారిపై ధర్నా చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ సర్వీసు రోడ్లు లేకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గతంలో ఆర్‌సీ ఎల్లారెడ్డి కాలేజీ వద్ద విద్యార్థులు రోడ్డు వెంట వెళ్తుండగా.. లారీ దూసుకువచ్చి ఢీకొనడంతో ముగ్గురు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్, మాజీ చైర్మన్ బషీర్, గ్రామస్థులు అయ్యస్వామి, మున్నా, అల్లిపీరా, శేఖర్ పాల్గొన్నారు.

గాయపడ్డ విద్యార్థులకు నాయకుల పరామర్శ

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సోమన్న, షాబీర్ బాషా, ఓర్వకల్లు సీపీఐ మండల కార్యదర్శులు రమేష్‌లు పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం ఓర్వకల్లులో జాతీయ రహదారిపై ఆటోను లారీ ఢీకొనడంతో విద్యార్థులకు తీవ్రగాయాలయ్యాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను వారు పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్ర యాదవ్, మునిస్వామి, హరి పాల్గొన్నారు.

అమీర్ హైదర్‌నగర్‌లో వసతులు కల్పించాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, కాలనీ వాసులు

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): నగరంలోని 48వ వార్డు పరిధిలోని అమీర్‌హైదర్‌నగర్‌లో కనీస వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికులతో కలిసి నగర పాలక కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పేదలు పోరంబోకు స్థలంలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారన్నారు. కాలనీలో కనీస వసతులు కల్పించడంలో పాలకులు వైఫల్యం చెందారని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజ్యసభ సభ్యుడు ఎంపీ మధు, మాజీ ఎమ్మెల్యే గఫూర్‌ల సహకారంతో కాలనీలో కరెంటు వేయించామన్నారు. అనంతరం కమిషనర్ ఎస్.రవీంద్రబాబుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు మహబూబ్ బాషా, రాజశేఖర్, షానాజ్, బి.లక్ష్మీదేవి, సరిత, లక్ష్మి పాల్గొన్నారు.

ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలి: సీపీఎం



విద్యుత్ బిల్లులను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పెంచిన ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో నేతాజీ హౌసింగ్ కాలనీ, పూలబజార్ కూడలి, పాతబస్టాండు అంబేడ్కర్ కూడలి, బుధవారపేటలో విద్యుత్ బిల్లులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అలివేలమ్మ మాట్లా డుతూ ఇప్పటికే పెరిగిన నిత్యావసర ధరలతో ఇబ్బంది పడుతున్న ప్రజలపై రాష్ట్ర ప్రభు త్వం మోయలేని భారాలు వేస్తుందని ఆరోపిం చారు. తక్షణమే ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కృష్ణ, సీపీఎం నగర కార్యదర్శులు రాజశేఖర్, ఎస్ఎండీ షరీఫ్, అబ్దుల్‌దేశాయ్ పాల్గొన్నారు.

పల్లె ప్రగతికి పాటు పడుదాం: ఎంపీడీవో

ఓర్వకల్లు, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): పల్లె ప్రగతికి పాటు పడుదామని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలు రెండో దశ మంగళవారం ముగిశాయి. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధికి పాటుపడుతామని ప్రతిజ్ఞ చేశారు. శిక్షకులుగా మురళి, గోపాల్ వ్యవహరించారు. ఈవోఆర్డీ సుబ్బరాయుడు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

కల్లూరు, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రజా శ్రేయస్సే టీడీపీ కూటమి ప్రభుత్వం ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మాధవీ నగర్‌లోని తమ స్వగృహంలో గౌరు దంపతులు అర్హులైన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.4,56,355 చెక్కులను అందజేశారు. గౌరుచరిత మాట్లాడుతూ ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. పాణ్యం నియోజకవర్గానికి చెందిన షేక్ జరీనా, ఎస్. అనుసూయమ్మ, కాశపోగు గిరిజ, మీసాల క్రిష్ణకాషోర్ గొల్ల సువర్ణమ్మ, అబ్దుల్ రహమాన్‌లకు చెక్కులు అందజేశారు.

రసాయనిక ఎరువులు తగ్గించాలి

కోడుమూరు రూరల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పంటలలో రసా యనిక ఎరువుల ఎక్కువ వాడకాన్ని తగ్గించాలని ఏడీఏ సాలురెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం వర్కూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏడీఏ, వ్యవసాయాధికారి రవిప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ పప్పుశనగలో పురుగు ఉధృతికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే రైతులకు అందుబాటులో ఉంటూ సలహాలు ఇవ్వాలని ఆర్ఎస్కే సిబ్బందికి సూచించారు. ఈ నెల 24వ తేదీ లోగా రబీ పంట నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు.

కరాటే క్రీడాకారులకు అభినందన

కర్నూలు స్పోర్ట్స్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో జరిగిన 68వ జాతీయ స్థాయి కరాటే అండర్-17 బాలుర విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన దినేష్ స్వర్ణ పతకం సాధించాడు. అదేవిధంగా అండర్-14 బాలుర విభాగంలో కంచి హమీష్, హేమంత్ కుమార్ రెడ్డి వెండి పతకాలు అందుకున్నారు. బాలికల విభాగంలో కురిమెట్ల యశ్మిత, గోపజ్ఞ వెండి పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను మంగళవారం డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే.శ్యామ్యూల్ పాల్ అభినందించారు. జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎస్.గిడ్డయ్య, సహాయ కార్యదర్శి పరమేష్ పాల్గొన్నారు.

డీపీఆర్‌ను సిద్ధం చేయండి: కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కర్నూలును స్మార్ట్ సిటీగా రూపొందించేందుకు సంబంధించిన డీపీఆర్‌ను సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా కర్నూలు మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో పుచ్చకాయలమడ గ్రామంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలు పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తికొండ మండలం పుచ్చకాయలమడ గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలకు సంబంధించి పురోగతిలో ఉన్న పనులు డిసెంబరు ఆఖరు నాటికి పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా 135 కుళాయి కనెక్షన్లకు గానూ 130 పూర్త య్యాయని, పురోగతిలో ఉన్న 5 కొళాయి కనెక్షన్లు త్వరిగతిన పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిని ఆదేశించారు. పంచాయతీరాజ్‌కి సంబంధించిన 16 ఇంటర్నల్ సీసీ రోడ్ల నిర్మాణానికి గానూ 11 పూర్తి చేశారని, పెండింగ్‌లో ఉన్న 55 సీసీ రోడ్ల నిర్మాణాలు, పురోగతిలో ఉన్న హైస్కూల్ ప్రహరీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్ఈని ఆదేశించారు. 22 మినీ గోకులాలు, 10 ఫారంపాండ్స్, 6 బౌండరీ ట్రెంచెస్, 6 ఫీడర్ చానల్స్ పనులను పూర్తి చేయాలని డ్వామా పీడీని ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, నగరపాలక కమిషనర్ రవీంద్రబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, పంచాయతీరాజ్ ఎస్ఈ రామచం ద్రారెడ్డి, డ్వామా పీడీ వెంకటరమణయ్య, డీఆర్‌డీఏ పీడీ నాగ శివలీల, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోండి: కలెక్టర్

కర్నూలు రూరల్: రెవెన్యూ సదస్సులను ప్రజలు వినియోగించు కోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా సూచించారు. కర్నూలు రూరల్ మండలం పి.రుద్రవరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ హాజరై మాట్లాడారు. భూ సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవాలన్నారు. పాస్‌బుక్కులు, మ్యూటేషన్, సర్వే లాంటి సమస్యలను యూజర్ చార్జీలు ఫీజులు లేకుండా ఆన్‌లైన్‌లో నమో దు చేసి పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేశారు, ఎన్ని అర్జీలు వచ్చాయని తహసీల్దార్ వెంకటలక్ష్మీని వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి శ్మశాన వాటిక కావాలని గ్రామస్థులు కోరడంతో అందుకు తగిన ప్రతిప్రాదనలు పంపాలని తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

కల్లూరు, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారమే టీడీపీ కూటమి ప్రభుత్వం లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. మంగళవారం కల్లూరు ఊరివాకిలి వద్ద నోడల్ ఆఫీసర్ నాగసుధ, తహసీల్దారు కె.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలో చేపట్టిన జగనన్న భూహక్కు భూరక్ష రీసర్వే తప్పుల తడకగా ఉందని, ప్రజల ఆస్తికి రక్షణ కొరవడిందని అన్నారు. సీఎం చంద్రబాబు ప్రజల రక్షణ కోసం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశారని గుర్తుచేశారు. భూసమస్యలను రెవెన్యూ అధికారులు 45 రోజుల్లో పరిష్కరిస్తారని అన్నారు. కల్లూరు రెవెన్యూ గ్రామసభకు వక్ఫ్‌బోర్డ్, ఎండోమెంట్ అధికారులు రావాలని క్షేత్రస్థాయిలో ఆ సమస్యలే అధికంగా ఉన్నాయని ఎమ్మెల్యే కొంత అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ప్రజల నుంచి ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు. అందులో క్లాసిఫికేషన్‌కు-5, ఆన్‌లైన్‌లో పేరు నమోదు-15 వచ్చాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్వీ.రామకృష్ణ, పాణ్యం ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్.ఫిరోజ్, రైతు సంఘం అధ్యక్షుడు సంపతి లక్ష్మీరెడ్డి, పవన్‌కుమార్, గోపి, మండల సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వోలు మహేశ్వరరెడ్డి, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

● **ఇళ్లు కూల్చాలన్న ఆలోచన మానుకోవాలి: సీపీఎం**

హంద్రీ నది, వక్కెరవాగు వెంట ఉన్న పేదల ఇళ్లు కూల్చాలన్న ఆలో చన



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

మానుకోవాలని సీపీఎం నాయకులు ఎమ్మెల్యే గౌరు చరితకు సూచించారు. మంగళవారం కల్లూరు గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యేకు సీపీఎం న్యూసిటీ కార్యదర్శి టి.రాముడు వినతిపత్రం అందజేశారు. 33వ వార్డు బఫర్‌జోన్ పేరుతో రెవెన్యూ అధికారులు సర్వేచేసి 60 ఏళ్లుగా కాపురం ఉంటున్న ఇళ్లకు మార్కింగ్ వేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. కల్లూరు, చెంచునగర్, గంగావతినగర్, టైలర్స్ కాలనీ, ముజఫర్‌నగర్, పందిపాడు వరకు రోజులవారి కూలీలు నివాసాలు ఉంటున్నారన్నారు.

ఆధునిక సాంకేతిక విప్లవం 'సెల్‌ఫోన్'

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



'సెల్లు పురాణం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

కర్నూలు కల్చరల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సెల్ ఫోన్లు ఆధునిక సాంకేతిక విప్లవ సూచికలుగా నిలుస్తాయని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం వేల్పనూరులోని ఆయన స్వగృహంలో టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు, విద్వాన్ పత్తి ఓబులయ్య రచించిన 'సెల్లు పురాణం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సెల్‌ఫోన్ వల్ల కలిగే లాభ నష్టాలతోపాటూ దాని వినియోగం గురించి చమత్కరిస్తూ రాశారని ప్రశంసించారు. సెల్‌ఫోన్ రావడంతో ఎన్నో సౌకర్యాలు అందుబాటులోకి సమకూరాయని, అయితే అదే సమయంలో విద్యార్థులు, యువత దుర్వినియోగానికి ఎక్కువగా వినియోగిస్తున్నారని ఆవేదన చెందారు. సెల్‌ఫోన్ ద్వారా మంచిని మాత్ర మే స్వీకరించాలని ఎమ్మెల్యే బుడ్డా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత పత్తి ఓబులయ్య, పారిశ్రామికవేత్త సీవీ రెడ్డి, కేవీ రమణ పాల్గొన్నారు.

జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): నగరంలో ఈనెల 30, 31 తేదీల్లో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య 16వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం సీఆర్ భవన్‌లో మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూలు జిల్లా పాలకుల నిర్లక్ష్యంతో సరైన సాగు, తాగునీటి ప్రాజెక్టులు లేక యువ తకు ఉపాధి కరువైందన్నారు. జిల్లాలో ఉండే పరిశ్రమలు మూతపడటంతో యువకులు, కూలీలు నిత్యం వలస వెళ్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఒత్తిడి పెంచేందుకు జిల్లా మహాసభలు చర్చా వేదిక కానుందని అన్నారు. సమావేశంలో నాయకులు రాజీవ్, రమేష్, శ్రీరాములు, సోమన్న, చంటి, బాబయ్య పాల్గొన్నారు.

బిందు సేద్యంపై దృష్టి సారించాలి: ఏవో

సి.బెళగల్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): బిందు సేద్యంపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని చింత మానుపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ ఈవోలు వెంకటేశ్వర్లు, రాముడు, రైతులు పాల్గొన్నారు.

ముగిసిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు

అధ్యక్షుడిగా ధర్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక



ధర్మారెడ్డి

కర్నూలు రూరల్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కర్నూలు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో మంగళవారం డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డీసీ నెం.10) ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల అధికారిగా ఆర్డీవో కిడారి సందీప్‌కుమార్ వ్యవహరించారు. సాగునీటి సంఘాల ఎన్నికల రెండో విడతలో భాగంగా డబ్ల్యూయూఏ-53 మునగాలపాడు, 54- ప్యాలకుర్తి, 55-కె.నాగలాపురం, 56-పర్ల, 57-ఉల్చాల, 58-పెద్దపాడు ఆయకట్టుకు సంబంధించిన ఆరుగురు సాగునీటి కమిటీ అధ్యక్షులు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఉదయం 9గంటలకు ఎన్నికలు ప్రారంభమై మధ్యాహ్నం 12గంటలకు కమిటీ ప్రక్రియ పూర్తి అయింది. కమిటీ అధ్యక్షులు కలిసి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడిగా కె.నాగలాపురానికి చెందిన అవిజ ధర్మారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏ.గోకులపాడుకు చెందిన బలగం వనుమక్క నామినేషన్ వేశారు. ఈ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో వీరు తప్ప మరెవరు కూడా పోటీ చేసేందుకు నామినేషన్ వేయలేదు. అందరి నిర్ణయం మేరకు ఎన్నికల అధికారి సమక్షంలోనే ఆరుగురు డబ్ల్యూయూఏ కమిటీ అధ్యక్షులు చేతులు ఎత్తి వారి సంఘీభావం తెలిపారు. డీసీ అధ్యక్షులుగా అవిజ ధర్మారెడ్డి, ఉపాధ్యక్షుడిగా బలగం వనుమక్కను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి కిడారి సందీప్‌కుమార్ ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా టూటౌన్ సీఐ నాగరాజరావు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎన్నిక ఏకగ్రీవం



డిక్లరేషన్ అందజేస్తున్న అధికారులు

కోడుమూరు రూరల్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కోడుమూరు 8వ సాగునీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నిక మంగళవారం ప్రశాంతంగా జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నిక ప్రక్రియలో పులకుర్తి, గోరంట్ల, లద్దగిరి, గూడూరు, బ్రాహ్మణదొడ్డి సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు హాజరయ్యారు. ఆయా సంఘాలకు చెందిన అధ్యక్షుల్లో 43, 46 డబ్ల్యూయూఏ అధ్యక్షులు గొల్ల వెంకటేశ్, మేకల శంకర్ ప్రతిపాదించగా డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడిగా కున్నూరు చంద్రశేఖర్(45, గోరంట్ల), 47 అధ్యక్షుడు వడ్డె లక్ష్మన్న బలపరచడంతో ఉపాధ్యక్షుడిగా పొన్నకంటి నాయుడు (44, గూడూరు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి అధికారులు నారాయణరెడ్డి, రామక్రిష్ణ డిక్లరేషన్ ఫారం అందజేశారు. అనంతరం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన టీడీపీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, డబ్ల్యూయూఏలకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను టీడీపీ సీనియర్ నాయకుడు పట్టి క్రిష్ణ, కున్నూరు మధు సూదన్‌నాయుడు, సర్పంచ్ బాలక్రిష్ణ, సద్దల శ్రీనివాసులు, వెంకటగిరి రాజు, ముడుమలగుర్తి మధు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఎస్ఐ తిమ్మారెడ్డి అధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయాలి



ఎమ్మెల్యే దస్తగిరిని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

గూడూరు డిసెంబరు 17: సాగునీటి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన టీసీ సభ్యులు రైతుల సంక్షేమానికి కృషి చేయాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. మంగళవారం గూడూరు మండలంలో డబ్ల్యూ యూఏ 50 సాగునీటి సంఘంలో 7వ టీసీ సభ్యులుగా గెలుపొందిన సుమన్ బాబుతోపాటు టీడీపీ నాయకులు మన్యం కొండయ్య, సర్పంచ్ మునిస్వామి, కృష్ణుడు, దస్తగిరిలు ఎమ్మెల్యే దస్తగిరిని, జిల్లా టీడీపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డిని కలిసి పూలమాలలతో సన్మానించారు.

ఇంజనీరింగ్ కార్మికుల నిరసన

గూడూరు డిసెంబరు 17: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నగర పంచాయతీ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె తొమ్మిదో రోజుకు చేరుకుంది. మంగళవారం ఇంజనీరింగ్ కార్మికులు అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ ఇంజనీరింగ్ కార్మికులు అరవింద్, ఎ.మధు, దూకేశ్వరరావు మాట్లాడారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

ఖజానా శాఖ డీడీ రామచంద్రరావు

కర్నూలు కల్చరల్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉద్యోగులు తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ చంద్రరావు అన్నారు. మంగళవారం నగరంలోని కృష్ణనగర్‌లోగల రిటైర్డ్ సీనియర్ సిటిజన్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు జే విశ్వేశ్వరయ్య అధ్యక్షతన జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామచంద్రరావుతోపాటూ సహాయ ఖజానా అధికారి రఘువీర్, విభిన్న ప్రతిభా వంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ ఫాతిమాబీ, వైద్య నిపుణుడు ఎస్ వెంకటరమణ హాజరయ్యారు. తొలుత పెన్షనర్ల దినోత్సవానికి నాంది వేసిన డీఎస్ నఖారే, సుప్రీం కోర్టు మాజీ చీఫ్ జస్టిస్ వైవీ చంద్రచూడ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం 80 ఏళ్లు దాటిన 24 మంది సంఘ సీనియర్ సిటిజన్లను ఘనంగా సత్కరించారు. క్యారంబోర్డు టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కృష్ణనగర్‌లోని రామకృష్ణ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్ర మంలో సొసైటీ కార్యదర్శి సీవీ సుబ్బారావు, గౌరవాధ్యక్షుడు డి.మహబూబ్ బాషా, ఉపాధ్యక్షుడు నాగశే షుడు, సంయుక్త కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి సూర్యనారాయణ పాల్గొన్నారు.

● ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. కలెక్టరేట్ ఆవరణలోని అసోసియేషన్ కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులు పెన్షనర్ల దినోత్సవ కారకులు డీఎస్ నఖారే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ప్రతినిధి డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు అందించిన విశ్రాంత తహసీల్దార్లు ఎం.శంకరప్ప, పి.తిరుపతి సాయి, విశ్రాంత అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎంఎల్ నరసయ్య, విశ్రాంత లైవ్ స్టాక్ అధికారి



మాట్లాడుతున్న రామచంద్రరావు

కె.వెంకటస్వామి, విశ్రాంత డీటీ భీమా ఎల్లాగౌడ్‌లను ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రాలు అంద జేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు కేజీ గంగాధరరెడ్డి, సందడి మహేష్, దుర్గాప్రసాద్‌రావు, బలరాముడు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు న్యూసిటీ: కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యాకోబు అన్నారు. మంగళవారం కార్మిక కర్షక భవన్‌లో టెలికామ్, బీఎస్ఎన్ఎల్ పెన్షనర్లు జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాకోబు మాట్లాడుతూ వేతన సవరణతో సంబంధం లేకుండా పెన్షన్ రివిజన్ చేయాలన్నారు. థర్డ్ పీఆర్‌సీ సిఫారసు మేరకు ఫిట్‌మెంట్‌తో పెన్షన్ రివి జన్ చేయాలన్నారు. కరోనా సమయంలో ఫ్రీజ్ చేసిన డీఏ, ఐడీఏ, డీఆర్, ఐడీఆర్‌లను వెంటనే రిలీజ్ చేయాలని, ప్రతి జిల్లా కేంద్రంలో పెన్షనర్లకు వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామలింగం, కార్యదర్శి విజయభాస్కర్, సహాయ కార్యదర్శి ఎంజి.మహేశ్వరరావు, వెంకటరామిరెడ్డి, ఖాజీమోద్దీన్ పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశ భవిష్యత్తు: ఎమ్మెల్యే



యువకులకు పార్టీలోకి కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీతోనే దేశ భవిష్యత్తు అని ఆదోని ఎమ్మెల్యే వాల్మీకి పార్థసారథి అన్నారు. మంగళవారం నంద్యాల చెక్‌పోస్టు వద్ద వంద మంది యువకులు బీజేపీలో చేరారు. నంద్యాల చెక్‌పోస్టు నయారా పెట్రోల్ బంకు దగ్గర ఉన్న శ్రీరామ్ యాదవ్ కార్యాలయంలో బీజేపీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఎలాంటి అవినీతి మరక లేకుండా దేశాన్ని పరిపాలిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాకెట్ లాగా అభివృద్ధి పరుగెడుతుందని, రాష్ట్రానికి విజన్ ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కేవలం జగన్ కుటుంబం మాత్రమే లాభపడిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుని గిరి నీలకంఠ, శ్రీరామ్ యాదవ్, జీఎస్ నాగరాజు, నగరూరు రాఘవేంద్ర, సాయి ప్రదీప్, ఉపేంద్ర, మురళీ నాయుడు, మాలతి పాల్గొన్నారు.

రంగన్న కుటుంబానికి అండగా ఉంటాం

కర్నూలు అర్బన్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కోసిగి పట్టణ టీడీపీ సీనియర్ నాయకుడు నాడిగేని రంగన్న కుటుంబానికి అండగా ఉంటామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. మంగళవారం కోసిగిలో రంగన్న ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసినా సమావేశంలో ఆయన మాట్లాడారు. రంగన్న మృతి టీడీపీకి తీరనిలోటని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న బసప్ప, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మాధవరం అమర్నాథ్‌రెడ్డి, నాయకులు భరత్వాజ్ శెట్టి, కురుగోడు, పంపాపతి, నర్సారెడ్డి, వడ్డె రామయ్య, మారెప్ప, శీను, చిన్న, రామాజంనేయులు పాల్గొన్నారు.

చంద్ర రాజకుమారికి నివాళి

కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పూర్వ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షురాలు చంద్ర రాజకుమారి 6వ వర్ధంతిని నిర్వహించారు. మంగళవారం సీఆర్ భవన్‌లో నగర కార్యదర్శి భారతీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంజలి, సుధాదేవి, శైలజ పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిలో సపోజ్ క్రిస్మస్ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న ఆసుపత్రి సూపరింటెండెంట్

కర్నూలు హస్పిటల్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం మధ్యాహ్నం ధన్వంతరీ హాలులో సపోజ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూప రింటెండెంట్ డి.శ్రీరాములు, సీఎస్ఆర్ఎంవో బీవీరావు, డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో బి.హేమనళిని, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రీ బాయితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ మొట్టమొదటి క్రిస్మస్ వేడుకలకు తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్పెషల్ స్పీకర్ అనస్థీషియా ప్రొఫెసర్ డాక్టర్ శాంతిరాజు క్రీస్తు సందేశాన్ని వివరించారు. అనంతరం నర్సింగ్ సిబ్బంది క్యాండిల్ లైటింగ్‌ను నిర్వహించారు. ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.శాంతిభవాని, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.బంగారి, జిల్లా కోశాధికారి ఎన్.లక్ష్మి నరసమ్మ, ఈసీ సభ్యులు సోమేశ్వరి, శాంతిలత, సీనియర్ హెడ్ నర్సులు పి.లీలారాణి, ఈ.కళావతి, పీజే మనోరంజని పాల్గొన్నారు.

'మతపరమైన అంశాలు లేకుండా చూడాలి'

కర్నూలు కల్చరల్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, విద్యాసంస్థలలో మతపరమైన అంశాలు లేకుండా చూడాలని హేతువాద సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి జేవీ కృష్ణయ్య కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని డీఆర్వో వెంకట నారాయణమ్మకు హేతువాద సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో హేతువాద సంఘం జిల్లా నాయకులు సీవీ వర్మ, రంగస్వామి, బి.నాగభూషణం, డి. రామశేషయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతు పనుల్లో భాగంగా నేడు నగరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కర్నూలు టౌన్ ఈఈ టి.శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంట్ కోత ఉంటుందన్నారు. చిరంజీవి పార్క్, రోజావీధి, ప్రకాష్‌నగర్, ఎన్ఆర్.పేట, సంకల్‌బాగ్, చైతన్య స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మృత్యుదారి



ప్రాణాలు తీస్తున్న కల్వర్టు ఇదే, ఇన్‌సెట్‌లో రహదారిపై గుంత

- ప్రాణాలు తీస్తున్న మద్దికెర - బురుజుల రహదారి
- సోమవారం వీర్వో మృత్యువాత, గతంలో ఆర్‌ఎంపీ...
- హడలిపోతున్న వాహనదారులు, పాదచారులు

మద్దికెర, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మద్దికెర నుంచి బురుజుల రహదారి గుంతలమయంగా మారి ప్రాణాలు తీస్తుది. దాదాపు 10 కి.మీ.ల దారి అంతా గుంతలతో ఉండటంతో వాహనదారులు హడలిపోతున్నారు. ఈ దారిలోని హోసూరు వంక వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గత ఐదేళ్లుగా ప్రభుత్వం ఈరోడ్లను పట్టించుకోకపోవడంతో దారుణంగా మారింది.

నాసిరకమైన పనులు..

ఈ రహదారిపై గుంతలను పూడ్చడానికి రూ.35లక్షలు మంజూరయ్యాయి. కానీ కాంట్రాక్టరు నాసిరకంగా పనులు చేయడంతో వర్షాలకు గుంతలు పడ్డాయి. 6 కి.మీల మేర గోతులమయంగా మారింది.

చేతులెత్తేసిన మరో కాంట్రాక్టర్

బురుజుల నుంచి మద్దికెర గ్రామానికి రహదారి నిర్మించేదుకు రూ.5 కోట్లు మంజూరయ్యాయి. అయితే నాయకులు కమీషన్లు డిమాండ్ చేయడంతో కాంట్రాక్టరు పనులు చేయలేదు. హోసూరు వంక, సుద్దబాయి వంకపై నూతన కల్వర్టులు నిర్మించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాహనదారులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఆర్‌అండ్‌బీ ఏఈ లక్ష్మిని వివరణ కోరేందుకు ఫోన్ చేయగా.. అందుబాటులోకి రాలేదు.

ఆర్‌ఎంపీ, వీఆర్వో మృతి



శ్రీనివాసులు (ఫైల్)

కర్నూలు పట్టణానికి చెందిన ఓ ఆర్‌ఎంపీ ఈ మధ్యలోనే గోతిలో పడి ప్రాణాలు పోగోట్టుకున్నాడు. ఈ నెల 16వ తుగ్గలి మండలం రామకొండ వీఆర్వో కేటీ శ్రీనివాసులు విధుల నిమితం బైకుపై పత్తికొండ నుంచి గుంతకల్లు వెళ్తున్నాడు. అయితే బురుజుల గ్రామం వద్ద హోసూరు వంక వద్ద గుంతను గమనించక బైక్ అదుపు తప్పి వంకలో పడి అక్కడక్కడే మృతిచెందాడు.

నిత్యం ప్రమాదాలు

మద్దికెర నుంచి బురుజుల రావాలంటేనే హడలిపోతున్నాం. ఈ రహదారిలో నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు నూతన రహదారి నిర్మించాలి.

- జయప్రకాష్, బురుజుల

వచ్చే నెల నుంచి అంగన్‌వాడీ సేవలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

దేవనకొండ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుప్పనగుర్తి గ్రామంలో వచ్చె నెల నుంచి అంగన్‌వాడీ సేవలు అందనున్నాయి. ఈ నెల 5న ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'పౌష్టికాహారం లేదు' శీర్షికన కథనం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈమేరకు త్వరలో ఏర్పాటు చేయనునట్లు ఆస్పరి సీడీపీవో మద్దమ్మ తెలిపారు.

కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ఆదోని టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. యూనియన్ నాయకులు అహమ్మద్, పీరా సోమన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేయడం ఆధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కరెప్ప, శివరాం, అల్తాఫ్, కృష్ణమూర్తి, వీరేష్, దేవేంద్ర, రాము శివ పాల్గొన్నారు.

పుల్లగుమ్మిలో రెవెన్యూ సదస్సు

వెల్దుర్తి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): పుల్లగుమ్మి గ్రామం రైతుసేవా కేంద్రంలో మంగళవారం తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని, రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. నాగేశ్వర్‌రెడ్డి, సర్వేయర్ హేమంత్‌రెడ్డి, విఆర్వో ఎల్లకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులెక్కడ?

- సమాచారం ఇవ్వకుండానే రెవెన్యూ సదస్సులు



ఉదయం 11 గంటలైనా ఖాళీగా ఉన్న కుర్చీలు

మద్దికెర, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామంలోని సచివాలయంలో మంగళవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఉదయం 11 గంటలైనా ఒక్క అధికారీ కనిపించలేదు. అనంతరం ప్రత్యేకాధికారి ఉమాదేవి, తహసీల్దార్ హుశేన్ సాహెబ్ చేరుకున్నారు. రైతులు హాజరు కాకపోవడంతో ఏం చెయ్యాలో తెలియక గదులకే ఉండిపోయారు. రెవెన్యూ అధికారులు కేవలం నాయకుల మాటలకే పరిమితమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ హుశేన్ సాహెబ్ మాట్లాడుతూ మద్దికెర గ్రామంలో రైతులు ఉన్నారని, పనులకు వెళ్లినందుకే రాలేకపోయా రన్నారు. ఆర్‌ఐ రవికుమార్, సిబ్బంది రఘు,వీఆర్వోలు రంగస్వామి , రశీదు, హర్ష తదితరులు ఉన్నారు.

పని చేసిన వారందరికీ న్యాయం



చంద్రబాబును కలిసిన తిమ్మయ్య చౌదరి

తుగ్గలి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం పనిచేసిన వారందరికీ న్యాం చేస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చినట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్య చౌదరి పేర్కొన్నారు. సోమవారం రాత్రి అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి విజనతం పత్రం ఇచ్చారు. తాను పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్నానని 20 ఏళ్ల క్రితమే మైనింగ్ డైరెక్టర్‌గా ఎన్నుకున్నారన్నారు. మరోసారి కూడా ఎన్నుకున్నారనీ, టీడీపీకి రుణపడి ఉంటానన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : ఆర్డీవో



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో

పత్తికొండ, డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారానికే రెవెన్య సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో భరత్‌నాయక్ అన్నారు. మంగళవారం నలకదొడ్డి గ్రామంలో తహసీల్దార్ రమేష్ ఆధ్యవరంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఫిర్యాదుదారులు, ఆధారాలతో అర్జీ ఇవ్వాలని కోరారు. మొత్తం 15 ఫిర్యాదులు అందినట్లు తహసీల్దార్ తెలిపారు. సర్వేయర్ గాదెలింగప్ప, టీడీపీ నాయకులు బత్తినిరాజశేఖర్, రాజారెడ్డి ఉన్నారు.

కల్తీ విత్తనాలపై విచారణ

పత్తికొండ టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చక్రాళ్ల గ్రామమానికి చెందిన రైతు రవి ఫిర్యాదు మేరకు మంగళవారం వ్యవసాయ అధికారులు కల్తీ కంది విత్తనాలపై విచారణ చేశారు. పత్తికొండ పట్టణంలో ఓ దుకాణంలో విత్తనాలను కొని సాగుచేయగా, దిగుబడి రాకపోవడంతో రైతు ఫిర్యాదు చేశాడు. వ్యవసాయ శాఖ అధికారులు రియాజ్‌బాషా, శ్రీనాథ్ రవి పొలాన్ని పరిశీలించి, పంట నమూనాలు సేకరించారు. వీటిని శాస్త్రవేత్తలకు అందజేసి, నివేదక ఆధారంగా కల్తీవి అని తేలితే సంబంధిత విత్తన వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

ఆదోని టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ ఇన్‌చార్జి రమేష్ యాదవ్, జిల్లా నాయకులు దిలీప్ ధోకా అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలను కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. సాయినాథ్, మారుతి, దేవిశెట్టి వీరేష్, శ్రీనిత్ రాయల్, ఏజాజ్ అహమ్మద్, నిసార్ అహమ్మద్, వెంకటేష్, విశ్వనాద్ పాల్గొన్నారు.

డీఎల్పీవో విచారణ

వెల్దుర్తి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): లోకాయుక్త పిటిషన్లపై డీఎల్పీవో లక్ష్మి మంగళవారం వెల్దుర్తిలో విచారణ చేశారు. ఆంధ్రాబ్యాంకు సమీపంలోని 'గోడసమస్య', ఎస్సీ కాలనీలో ఏబిఎం చర్చి దగ్గర లోని దేవరాజు, అగస్టీన్‌ల 'స్థలం' సమస్యలపై ఫిర్యాదు దారులను విచారించారు.

అధ్యక్షుడిగా కిష్టప్ప



విజేతలను సన్మానిస్తున్న ఆలూరు వీరభద్ర గౌడ్

ఆలూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆలూరు బ్రాంచ్ కెనాల్ అధ్యక్షుడిగా నగర డోణ కిష్టప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం గుంతకల్ హెచ్ఎల్‌సీ కార్యాలయంలో ఎన్నికల అధికారి వెంకట రమణ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా నగరడోణ కిష్టప్ప పేరును రామదుర్గం సాగునీటి సంఘం అధ్యక్షుడు బెల్లం కొండ రామచంద్ర ప్రతిపాదించగా, సభ్యులు ఆమోదం తెలపడంతో నగరడోణ కిష్టప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా దేగులపాడు మీసాల రామాంజినేయులు పేరును అధ్యక్షులు నగర డోణ కిష్టప్ప ప్రతిపాదించగా మిగిలిన సభ్యులు హరినాథ్ రెడ్డి, కిష్టప్ప, ధనుంజయ్ ఆమోదం తెలియజేశారు. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ చేరుకొని నూతనంగా ఎన్నికైన ఇరువురిని సన్మానించారు. మాజీ ఎంపీపీ భీమ లింగప్ప చౌదరి, తెదేపా సీనియర్ నాయకులు రఘు ప్రసాద్‌రెడ్డి, రామదుర్గం తిమ్మయ్య, తిమ్మాపురం చంద్ర శేఖర్, కామినేహాల్ రమేష్, రామాంజినేయులు, చంద్ర శేఖర్, నేమేకల్ రవి యాదవ్, రామాంజనేయులు, చిన్న పోతన్న, సోమశేఖర్ నాయుడు, మిరపకాయల చంద్ర, దేగులపాడు డి.భూపాల్, యు.గోవింద రాజులు, డి చిన్న పోతన్న, రంగన్న, రమేష్, భూపాల్, రంగన్న, కృష్ణం నాయుడు, నారాయణ చౌదరి పాల్గొన్నారు.

రైతులు అవసరానికి మించి ఎరువులను వాడొద్దు

- జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి



సూచనలిస్తున్న జాయింట్ డైరెక్టర్ వరలక్ష్మి

వెల్దుర్తి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): రైతులు అవసరానికి మించి ఎరువులను వాడొద్దని జేడీఏ వరలక్ష్మి సూచించారు. మండలంలోని పుల్లగుమ్మి గ్రామంలో మంగళవారం ఏవో అక్బర్‌బాషా ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. అనంతరం రైతుసేవా కేంద్రంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రబీ పంటలను నమోదు చేసుకోవాలన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా కందులు మర్కెట్ ధరకు కొనుగోలు చేస్తామన్నారు. శనగలో తెగు లు నివారణకు జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. కౌలు కార్డులతో భూయజ మాను లకు నష్టం కలగదని, వరి పంట బీమా నమోదుకు డిసెంబరు 31వ తేదీ వరకు గడువు ఉందన్నారు. తహసీల్దార్ చంద్రశేఖర వర్మ, పశు సంవర్ధక అధికారి స్వాతి, నాయకుడు నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెచ్చులూడిన తరగతి గది పైకప్పు



పెచ్చులూడిన గదిని పరిశీస్తున్న ఎంఈవో-2 చిరంజీవి రెడ్డి

ఆలూరు రూరల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కమ్మరచేడు జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఓ తరగతి గదిలో మంగళవారం ఉదయం పెచ్చులూడాయి. అయితే అప్పటికి విద్యార్థులు ఇంకా రాలేదు. దీంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. విషయాన్ని తెలుసుకున్న ఎంఈవో-2 చిరంజీవి రెడ్డి తరగతి గదిని పరిశీలించారు. మరమ్మతులు చేయించాలని హెచ్‌ఎం కరిబసప్పను ఆదేశించారు.

సమస్యలు పరిష్కరిస్తాం

హొళగుంద, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామని డీటీ నిజాముద్దీన్ అన్నారు. మంగళవారం వందవాగాలి గ్రామంలో రెవెర్యూ సదస్సు నిర్వహించారు. రైతుల సమస్యలను గ్రామాల్లోనే అధికారుల సమక్షంలో పరిష్కరించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎండోమెంట్ అధికారి నరేంద్ర, టీడీపీ నాయకుడు కురువ శేషప్ప, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్ల స్వాధీనం

ఆదోని టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కమిషనర్ కృష్ణ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్‌లు, సచివాలయ సిబ్బంది మంగళవారం ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. పలుమార్లు హెచ్చరించినా అలాగే విక్రయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 46కేజీల కవర్లను స్వాధీనం చేసుకొని, రూ.10,200లు జరిమాన విధించారు. కొనసాగిస్తే భారీ జరిమానా విధించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

తాగునీటి సమస్యను తీర్చిన సబ్ కలెక్టర్

- వాటర్ మ్యాన్‌లతో చర్చించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



ఎల్లార్తిలో సమస్యలు తెలుసుకుంటూ..

హొళగుంద, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సమ్మతగేరి గ్రామం నీటి పథకం కార్మికులు సమ్మెచేయడంతో నీటి సరఫరా ఆగిపోయింది. దీంతో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గ్రామానికి చేరుకుని వాటర్ మ్యాన్‌లతో చర్చించి, పది రోజుల్లో జీతాలు అందేలా చూస్తానని హామీ ఇవ్వ డంతో వారు విధుల్లో చేరారు. అనంతరం సమ్మతగేరి, పెద్ద హ్యట, ఎల్లార్తి గ్రామ ప్రజలను సమస్యలను అడిగి తెలుసు కున్నారు. నీటి సరఫరా చేయాలని అధికారులకు సూచించడంతో ఏడు గ్రామాలకు నీటి సరఫరా పునరుద్ధరిం చారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్డబ్ల్యూఎస్ పద్మజా, ఆలూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జునయ్య, తహసీల్దార్ సతీష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామ్ నీలా పంచాయితీ కార్యదర్శి రంగస్వామి, చేతన్ ప్రియా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే..

ఆలూరు రూరల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సు నిర్వహిస్తోందని తహసీలార్ గోవింద్ సింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని కురకుంద గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సర్పంచ్ దేవి రెడ్డి, సర్వేయర్ అరుణ జ్యోతి వీఆర్‌వోలు, రామకృష్ణ, రవికుమార్, లింగన్న, లోకవీర్ పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో సాగు నీటి సంఘాలు నిర్వీర్యం



మాట్లాడుతున్న ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్

ఆలూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి సంఘాలు నిర్వీర్యమయ్యాయని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ ధ్వజమెత్తారు. మంగళవారం ఆలూరులో విలేఖరుల సమావేశం నిర్వహించారు. సాగు నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా గత ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందన్నారు. సంఘాలు లేక చెరువులు, కాలువలు మరమ్మతుకు నోచుకోక సాగునీరు సక్రమంగా అందేనదన్నారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5నెలలకే సాగునీటి సంఘ ఎన్నికలను నిర్వహించిందన్నారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి భయంతో పోటీ నుంచి వైదొలిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీలు మిక్కిలినేని ప్రసాద్, నగరడోణ కిష్టప్ప, మీసాల రామాంజినేయులు, కురువ మల్లన్న, మునలయ్య గుల్యం, టీడీపీ నాయకులు గిరి మల్లేష్ గౌడ్, రమేష్, కృష్ణం నాయుడు, తిప్పయ్య, అశోక్, రాజ పంపన్న గౌడ్, సాలిసాహెబ్, వన్నూర్ వల్లి పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

మద్దికెర, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మద్దమ్మకుంట సుబ్రహ్మణ్య ఆలలయ అభివృద్ధికి సహకరిస్తానని తుగ్గలి నాగేంద్ర సతీమణి మాజీ జడ్పీటీసీ సభ్యురాలు తుగ్గలి వరలక్ష్మి అన్నారు. మంగళవారం అర్చకులు విజయప్రసాద్ యాదవ్ ఆమె చేత ప్రత్యేక పూజలు చేయించారు.

దళితులు వివక్షకు గురవుతున్నారు

ఆదోని రూరల్ డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ఇప్పటికీ దళితులు వివక్షకు గురవుతున్నారని కేవీపీఎస్ నాయకుడు తిక్కప్ప ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జి.హోసళ్లి దళితవాడల్లో ఆయన పర్యటించారు. దళితుల పట్ల చిన్నచూపు తగదని, దీనిపై అధికారులు స్పందించాలన్నారు. రామవేంద్ర, మల్లికార్జున, కృష్ణ, బసవరాజు, నరసప్ప, తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా జలాల కోసం పోరాడతాం

పత్తికొండ టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గానికి హంద్రీనీవా జలాల కోసం పోరాడతామని సీపీఎం పత్తికొండ నూతన కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సీపీఎం మండల మహాసభలు దిగ్విజయంగా నిర్వహించామని రైతులు, పేదల సమస్యలను చర్చించి తీర్మాణాలు చేశామన్నారు. పందికోన జలాశయం నుంచి కాలువలు నిర్మించాలని కోరారు. రంగారెడ్డి, సురేంద్ర, గోపాల్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

దేవనకొండ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని డీఎల్‌పీవో వీరభద్రప్ప సూచించారు. మంగళవారం ఎంపీడీవో సమావేశ భవనంలో సర్పంచులు, సచివాలయ ఉద్యోగులకు రెండురోజుల శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలను సమస్యలను పరిష్కారించాలని, సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. ఈవోఆర్డీ సూర్యనారాయణ ఉన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాయే లక్ష్యం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- తుగ్గలి విద్యుత్ ఏఈ మహేశ్వర రెడ్డి



తుగ్గలి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలో గ్రామాలన్నింటికి నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడమే తన లక్ష్యమని విద్యుత్ ఏఈ మహేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం ఆంధ్ర జ్యోతికి ఇంటర్వ్యూలఇచ్చారు.

ప్రశ్న: రైతులకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ ఇస్తున్నారా?

జవాబు: మండలంలోని నాలుగు సబ్ స్టేషన్ల పరిధిలో వ్యవసాయానికి అనుకూలమైన సమయాల్లో రోజుకు 9 గంటలు విద్యుత్ అందిస్తున్నాం.

ప్రశ్న: లో వోల్టేజీ సమస్యను పరిష్కరిస్తున్నారా?

జవాబు: లో వోల్టేజీ సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి ట్రాన్స్‌ఫార్మర్ల లోడు తగ్గించేందుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న: వ్యవసాయ కనెక్షన్లు ఇస్తున్నారా?

జవాబు: దరఖాస్తు క్రమాన్ని అనుసరించి ఇస్తున్నాం. రైతులకు ప్రభుత్వం అందించిన పరికరాలన్నీ ఇచ్చి, అందరూ కలిసి వస్తే ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్థంభాలు కూడా ఏర్పాటు చేస్తున్నాము.

ప్రశ్న: విద్యుత్ బిల్లులు సకాలంలో వసూళు చేస్తున్నారా..?

జవాబు: గ్రామాల్లోనే బిల్లులు చెల్లించే కేంద్రాలను ఏర్పాటు చేసి వసూలు చేస్తున్నాం. మొండి బకాయి ఉంటే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నాం.

ప్రశ్న: సిబ్బంది పనితీరుపై నిఘా ఉంచారా?

జవాబు: మండలంలోని విద్యుత్ సిబ్బందిపై నిఘా ఉంచాం. సిబ్బందిపై ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీ ఇస్తున్నారా?

జవాబు: ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు వంద శాతం సబ్సిడీ అందుతుంది. 200 యూనిట్లు దాటితే రూ.వెయ్యిలు బిల్లు చెల్లించాల్సి వస్తుందని అవగాహన కల్పిస్తున్నాం.

సమస్యలు పరిష్కరిస్తాం

బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటలక్ష్మమ్మ



విద్యార్థులతో మాట్లాడుతున్న బీసీ వెల్ఫేర్ అధికారి

మంత్రాలయం, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలోని బీసీ హాస్టల్ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి వెంకటలక్ష్మమ్మ అన్నారు. మంగళవారం బీసీ హాస్టల్‌ను తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులు తాగునీరు, విద్యుత్, ట్యూటర్, భోజనం సక్రమంగా లేదని గుర్తించారు. వెంటనే హాస్టల్‌లోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తాగునీరు మోటారుకు మరమ్మతులు చేయించి తాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ట్యూటర్‌ను ఏర్పాటు చేసి ఉన్నత మార్కులు సాధించేందుకు ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అర్బన్ అసిస్టెంట్ వెల్ఫేర్ అధికారి ఆంజనేయులు, ఈవో నాగరాజు, వార్డెన్ గోపాల్ పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి



ర్యాలీ చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌ను పొదుపుగా వాడాలని విద్యుత్ శాఖ ఈఈ విజయరాజు అన్నారు. విద్యుత్ వారోత్సవాల సందర్భంగా అధికారులు, కార్మికులు స్థానిక విద్యుత్ కార్యాలయం నుంచి శ్రీనివాస సర్కిల్, వైఎస్ఆర్ సర్కిల్, సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ విజయరాజు మాట్లాడుతూ వీలైనంత వరకు విద్యుత్ వాడకాన్ని తగ్గించాలన్నారు. వాటర్ హీటర్లు, గీజర్లు బదులు సోలార్‌తో పనిచేసే వాటర్ హీటర్లు వాడాలని, విద్యుత్ పొదుపునకు ఇది ఉత్తమమైన మార్గమని అన్నారు. కార్యక్రమంలో గూడూరు ఈఈ జైసన్, డిప్యూటీ ఈఈ స్వరూప్, ఏఈ ప్రసన్న ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు సాగు నీరందించడమే లక్ష్యం



చిన్నతుంబళం రాయల చెరువు నుంచి నీరు విడుదల చేస్తున్న టీడీపీ నాయకులు

పెద్దకడుబూరు , డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): రైతులకు సాగునీరందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నాయకుడు వీరేష్ గౌడ్, డబ్ల్యూఏ ప్రెసిడెంట్ నారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నతుంబళం గ్రామంలోని టీడీపీ నాయకులు గంగ పూజ చేసి రాయల చెరువు నుంచి నీరు విడుదల చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు డబ్ల్యూయూఏ మధిర చంద్ర, నరసింహులు, రవి, నాగప్ప, వెంకటేష్, నాగరాజు, లస్కర్ గులాబ్ పాల్గొన్నారు.

కౌతాళం ఎంఈవో-1గా రామాంజనేయులు

కౌతాళం, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కౌతాళం మండల విద్యాధికారి-1గా రామాంజనేయులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్సీ భవనంలో విలేకరులతో మాట్లాడుతూ ఎంఈవో-1 ఆంజనేయులు ఇటీవల బదిలీ కావడంతో గోనెగండ్ల మండల ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న తనను కౌతాళం ఇన్‌చార్జి ఎంఈవో-1గా ఉన్నతాధికారులు నియమించినట్లు తెలిపారు. మండలంలో విద్యాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

పంటల బీమా చేసుకోండి

పెద్దకడుబూరు, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): రబీ సీజన్లో పంటలు వేసిన రైతులు బీమా చేసుకోవాలని ఏవో వరప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని తారాపురం, నౌలేకల్ గ్రామాల్లోని పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు బజారి, జబి ఉల్లా, రైతులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా డీసీ అధ్యక్ష ఎన్నికలు

ఎమ్మిగనూరు, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మూడు డీసీ అధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. మంగళవారం డీసీ-5 అధ్యక్ష ఎన్నిక స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో, డీసీ-6 అధ్యక్ష ఎన్నిక టీబీపీ కార్యాలయంలో, డీసీ-7 అధ్యక్ష ఎన్నిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మిగనూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి చిరంజీవి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఐదుగురు సాగునీటి సంఘాల అధ్యక్షులు డీసీ-5 అధ్యక్షుడిగా ఇబ్రహింపురానికి చెందిన కాశీంను, ఉపాధ్యక్షుడిగా సూగూరుకు చెందిన నరసింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి ఎన్నికల అధికారి చిరంజీవి డిక్లరేషన్ ఫారాలను అందజేశారు.

పెద్దకడుబూరు: మండల కేంద్రమైన పెద్దకడుబూరుకు చెందిన టీడీపీ రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి డీసీ-4 అధ్యక్షులుగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా మాలపల్లి చంద్రయ్య ఎంపికయ్యారు. దీంతో నరవ రమాకాంతరెడ్డితో పాటు చంద్రయ్యలకు మండలంలోని ప్రజలు, రైతులు పూలమాలలు, శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జున, బసలదొడ్డి ఈరన్న, మీసేవా ఆంజనేయులు, వీరేష్‌గౌడు, కంబళదిన్నె నాగేంద్ర, మాలపల్లి వెంకటేష్, దొడ్డిమేకల నరసింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తిమ్మారెడ్డి, మదిరి చంద్ర పాల్గొన్నారు.

గోనెగండ్ల: తుంగభద్ర దిగువ కాలువ గోనెగండ్ల సెక్షన్ డీసీ 7 అధ్యక్షుడిగా గోనెగండ్లకు చెందిన బాయిగడ్డ ఉసేన్ ఏకగ్రీంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కడిమెట్లకు చెందిన సూర్యనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా డిప్యూటీ కలెక్టర్ పీ కొండయ్య ఉన్నారు. అనంతరం టీడీపీ నాయకులు మిఠాయి పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నజీర్‌సాహెబ్, రామాంజినేయులు, బేతాళబడేసా, రమేష్‌నాయుడు, బారతం రహంతుల్లా, దరగలమాబు, నూరహమ్మద్, రంగస్వామినాయుడు, రమేష్ ఆచారి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నందవరం: ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డికి, టీడీపీ నాయకులకు రుణపడి ఉంటానని చిన్నకొత్తిలి డీసీ చైర్మన్ హలహర్వి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం డీసీ చైర్మన్‌గా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, టీడీపీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఈరన్నగౌడు, సోమలగూడురు వెంకట్రామిరెడ్డి, ధర్మాపురం గోపాల్, కాశీంవలీ, డీవీ రాముడు, రైస్‌మిల్ నారాయణరెడ్డి, జగన్నాథరెడ్డి, ప్రభుదాసు, దావీదు, నాగరాజు, రవి, రాఘప్ప, గట్టాల రంగన్న,గోపాల్, బోడిస్వామి, శీను, వెంకట్రాముడు, నందవరం లక్ష్మన్న పాల్గొన్నారు.

కౌతాళం: మండలంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా ప్రయత్నిస్తానని కౌతాళం-2 డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు టిప్పుసుల్తాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సాగునీటి సంఘాల డీసీ ఎన్నికల ప్రక్రియ జడ్పీ సీఈవో నాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మండల సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మూజువాణి ఓటుతో డీసీగా టిప్పుసుల్తాన్‌ను ఎన్నుకున్నారు. వైస్ డీసీగా సుళేకేరి సాగునీటి సంఘం అధ్యక్షురాలు గంగా భవానిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి జడ్పీ సీఈవో నాసరెడ్డి టిప్పుసుల్తాన్, గంగా భవానికి ఎన్నిక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎల్ఎల్‌సీ డీఈఈ సైఫుల్లా, ఎంపీడీఓ సుబ్బరాజు మాజీ ఎంపీపీ చందాఖాన్ పాల్గొన్నారు.

కోసిగి: కోసిగి మండల సాగునీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ అధ్యక్షుడుగా జంపాపురం చెందిన జే.అనంతసేనారెడ్డి, ఉపాధ్యక్షుడిగా లక్మారి గ్రామానికి చెందిన ఏ.వెంకట్రాముడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా పి.శివారెడ్డి, పి.విరుపాక్షి, జి.గొర్ల భీమరాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి మంగళవారం కోసిగిలోని ఎంపీడీవో కార్యాలయంలో డీపీవో భాస్కర్ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం వీరికి టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డిని డీసీసీ అధ్యక్షులుతో పాటు ఉపాధ్యక్షులు, సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ జ్ఞానేష్, మాజీ జడ్పీటీసీలు తోవి రామకృష్ణ, జక్కనగేని వెంకటేష్, నాడిగేని అయ్యన్న, చిన్న తాయన్న, ఈరన్న, చింతలగేని నర్సారెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వక్రాణి వెంకటేశ్, అయ్యప్ప, గాలెం వీరేష్, చిదానంద, ఈరయ్య పాల్గొన్నారు.

పదవులకు న్యాయం చేయాలి: తిక్కారెడ్డి

మంత్రాలయం: రైతుల సమస్యలు పరిష్కరించినప్పుడే తమ పదవులకు న్యాయం చేసినట్లేనని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. మంగళవారం మంత్రాలయం నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన డీసీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, సభ్యులను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డితో కలిసి అభినందించారు. టీడీపీ నాయకులు రఘునాథరెడ్డి, రామకృష్ణారెడ్డి, నరవ రమాకాంత్ రెడ్డి, టిప్పు సుల్తాన్, అడివప్పగౌడు, వెంకటపతిరాజు, సాయిబాబు, పల్లెపాడు రామిరెడ్డి, ముత్తురెడ్డి, రామకృష్ణ, అయ్యన్న, వెంకట్రాముడు, అనంతసేనా రెడ్డి, నరసింహులు, శివ, వీరేష్, హాశేనీ, హనుమంతు, నీటి సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షులు, టీసీలు పాల్గొన్నారు.





డీసీ మెంబర్లను అభినందిస్తున్న తిక్కారెడ్డి, శ్రీనివాసరెడ్డి, డీపీవో నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న అనంతసేనా రెడ్డి



ఎమ్మిగనూరులో డిక్లరేషన్ పత్రాలు అందజేస్తున్న అధికారులు



గోనెగండ్లలో సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు



పెద్దకడుబూరు: అధ్యక్షుడిగా ఎంపికైన రమాకాంతరెడ్డిని సన్మానిస్తున్న రైతులు



నందవరం: డీసీ చైర్మన్‌ను అభినందిస్తున్న టీడీపీ నాయకులు



కౌతాళం:అధికారి నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న టిప్పుసుల్తాన్

తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ

- 827 పనులనుగాను రూ. 17.13 కోట్లు ఖర్చు
- రికవరీ రూ. 2.75 లక్షలు
- సిబ్బంది తప్ప జనం లేని ప్రజావేదిక

గోనెగండ్ల, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆవరణంలో మంగళవారం ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. సమావేశానికి డ్వామా పీడీ వెంకటరామయ్య, అడిషినల్ పీడీ మాదవీలత హాజరయ్యారు. ఉపాధి హామీ చట్టంలో భాగంగా మండలంలోని పంచాయతీలలో ఏప్రిల్ 1 2023 నుంచి మార్చి 31 2024వరకు జరిగిన పనులకు 18వ విడత సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేశారని తెలిపారు. ఉపాధి తనిఖీ ప్రజావేదికు అధికారులు, ఉపాధి సిబ్బంది తప్ప జనం రాలేదు. కేవలం తూతూ మంత్రంగా అధికారులు ఈ సమావేశాన్ని ముగించారు. ఈ ఏడాది ఉపాధి హామీ కింద 827 పనులు గుర్తించారు. అందులో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద 786 పనులు, పీఆర్ కింద 29పనులు, హౌసింగ్ కింద 9 పనులు, అటవీశాఖ పనుల కింద 3 పనులు గుర్తించారు. ఇందుకు సంబంధించి కూలీల కింద రూ.10,23,86,540, మెటీరియల్ కింద రూ.6,89,88,400 నిదులు విడుదల అయ్యాయి. కూలీలు, మెటీరియల్ మొత్తం కలిపి రూ.17,13,74,940 విలువైన పనులు చేపట్టారు. రూ.2,75,583 విలువైన పనులలో అవినీతి జరిగిందని ఆ మొత్తంను రికవరీ చేయాలని అధికారులకు సూచించారు. 28 గ్రామాలలో తనిఖీ చేసి పెనాల్టి కింద రూ. 53,500 వేశారు. వీటిని ఉపాధి అధికారులు ఫీల్డ్‌అసిస్టెంట్ దగ్గర నుంచి రికవరీ చేయాల్సి ఉంది. మంగళవారం జరిగిన ప్రజావేదిక కార్యక్రమంలో కేవలం అధికారులు, ఉపాధి సిబ్బంది తప్ప జనం లేక పోవడం పట్ల పలువురు విమర్శలు గుప్పించారు. సమావేశంలో డీవీవో లోకేశ్వరి, ఏపీడీ అల్లిపీర, ఎంపీడీవో మణిమంజరి, గంగాదర్, నాగరాజు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డ్వామా పీడీ వెంకటరామయ్య

అధైర్యపడొద్దు

నమ్మిన వారికి న్యాయం చేస్తా: తిక్కారెడ్డి



నాడిగేని రంగన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తిక్కారెడ్డి

కోసిగి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): అధైర్యపడొద్దని అండగా ఉంటానని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. కోసిగికి చెందిన టీడీపీ నాయకుడు నాడిగేని రంగన్న అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం రంగన్న కుటుంబ సభ్యులను తిక్కారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రంగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తిక్కారెడ్డి మాట్లాడుతూ తాను అండగా ఉంటామని, అధైర్యపడవద్దని అభయమిచ్చారు. తనను నమ్మిన వారికి అన్ని వేళలా అండగా ఉండి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నబసప్ప, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు మాధవరం అమర్నాథ్ రెడ్డి, నాయకులు కృష్ణమోహన్ రెడ్డి, భరద్వాజశెట్టి, కురుగోడు, కొండగేని వీరరెడ్డి, పంపాపతి, నాడిగేని వీరారెడ్డి, నర్సారెడ్డి, వడ్డె రామయ్య, డీలర్ నర్సన్న, మారెప్ప, నరసింహులు, కృష్ణారెడ్డి, రామయ్య, అంపయ్య సోల్మాన్ రాజు, నీలకంఠ, ఎంపీటీసీ రాజు, తదితరులున్నారు.

కనీస వసతులు కల్పించాలి

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు రంగప్ప, జిల్లా కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలుర పాఠశాలలో 727 మంది విద్యార్థులు చదువుకుంటుండగా మరుగుదొడ్లకు తాళం వేయడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులు మలవిసర్జన కోసం సోమప్ప సర్కిల్‌లోని సులబ్ కాంప్లెక్స్‌కు వెళ్లాల్సిన పరిస్థితి రావడం శోచనీయమన్నారు. మరుగుదొడ్ల పక్కనే తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారన్నారు. దాంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్వోప్లాంట్ ఏర్పాటు చేయించాలని, తాళాలు వేసిన మరుగుదొడ్లు తెరిపించాలని కోరారు. కార్యక్రమంలో రాముడు, చరణ్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ షర్మిల జన్మదినం

ఎమ్మిగనూరు రూరల్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలను మంగళవారం ఎమ్మిగనూరులో ఆ పార్టీ ఇన్‌చార్జి కాశింవలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వీరేష్‌యాదవ్, నాయకులు రఫిక్, విష్ణు, తాహెర్‌అలి, హర్ష, లోకేష్, మంగమ్మ, సులోచనమ్మ, అజయ్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

ఎమ్మిగనూరు , డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): వృద్ధులకు, వితంతువులకు సామేల్ జెసన్ ట్రస్టు సభ్యులు మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని టీచర్స్ కాలనీలో మంగళవారం రిటైర్ట్ తహసీల్దార్ కే.శే. కదిరికోట ప్రసాద్, కదిరికోట సుశీలమ్మ, కదిరికోట సామ్యేల్ జేసన్‌ల జ్ఞాపకార్థం రిటైర్డ్ హెచ్ఎం కదిరికోట సరోజమ్మ, కదిరికోట వెస్లీ సునీల్‌లు వృద్ధులు, వితంతువులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు కదిరికోట ఆదెన్న, భోజరాజు, టీచర్ మాణిక్యమ్మ, గిద్యోన్, సుధాకర్, మధు, అనిల్‌లు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలి

కౌతాళం, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కామవరం గ్రామంలో సుజల స్రవంతి పథకం కింద ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలని కూటమి నాయకులు చిన్న తిక్కయ్య, జాకీర్, నబిసాబ్ కోరారు. మంగళవారం జడ్పీ సీఈవో నాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్ చెడిపోయి నెలలు కావస్తున్నదని తెలిపినా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శికి తెలిపినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. అధికారులు వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టి ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించాలని వారు కోరారు.

స్వర్ణ రథంపై ప్రహ్లాదరాయలు



స్వర్ణ రథంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు స్వర్ణ రథంపై విహరించారు. మంగళవారం ధనుర్మాస పర్వ దినం సందర్భంగా మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెండి, బంగారు, పట్టు వస్త్రాలతో శోభాయమానంగా అలంకరించారు. పూర్ణబోధ పూజ మందిరంలో మూలరాములకు, జయరాములు, దిగ్విజయరాములకు కనకాభిషేకం చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళ వాయిద్యాల మధ్య స్వర్ణ రథం పై ప్రహ్లాదరాయలను అధిష్ఠించి ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఊంజలసేవ నిర్వహించారు.

మంచాలమ్మకు పంచామృతాభిషేకం

మంత్రాలయం, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్ర స్వామి మఠంలో గ్రామదేవత మంచాలమ్మకు పంచామృతాభిషేకం నిర్వహించారు. మంగళవారం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, కుంకుమ సేవ, విశేష పంచామృతాభిషేకించారు. పట్టుచీర, బంగారు, వెండి ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలు, ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పీఠాధిపతి మహా మంగళహారతులు ఇచ్చారు. భక్తులు మంచాలమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

మారెమ్మ తల్లి ఆలయం ప్రారంభం

కోసిగి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కోసిగిలో నూతనంగా నిర్మించిన మారెమ్మ ఆలయాన్ని కాలనీవాసులు ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తురెడ్డి, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ తోవి రామకృష్ణ, జక్కనగేని వెంకటేశ్, చింతలగేని నర్సారెడ్డి హాజరయ్యారు. మారెమ్మదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ నాయకులు ఈరేష్, బాబ తిమ్మయ్య, గాలెం వీరేష్, గవిగట్టు వీరయ్య, పులుసు శివన్న, భక్తులు ఉన్నారు.

ధర్మాపురంలో రెవెన్యూ సదస్సు

నందవరం, డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మాపురంలో మంగళవారం ఆర్ఐ జర్మియా ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దారు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలో రైతుల భూసమస్యలను పరిష్కరిస్తామన్నారు. అలాగే గ్రామంలో భూ తగదాలు ఉన్న రైతుల భూములను పరిశీలించారు. డీటీ మహేష్, టీడీపీ నాయకులు గోపాల్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పిస్తాం: ఎంపీడీవో

కౌతాళం, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రజలు, కూలీలు వలసలు పోకుండా అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎంపీడీవో సుబ్బరాజు అన్నారు. మండల పరిధిలోని బంటకుంట గ్రామంలో నాలుగు సంవత్సరాల తరువాత ఉపాధి పనులను కూలీలకు కల్పించారు. గ్రామంలోని కూలీలు వేరే ప్రాంతాలకు వలసలు పోయి ఇబ్బందులు పడవద్దని ఉన్న గ్రామంలో కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తామని ఎవరైన తమకు పనులు కల్పించండి అని తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పనులు కల్పించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. వీరి వెంట ఏపీవోలు బజారి, మాధవ శంకర్, టెక్నికల్ అసిస్టెంట్ తిరుమలేశ్ ఉన్నారు.

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెన్షనర్ల కార్యాలయంలో సంఘం కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని జరుపుకున్నారు. పెన్షనర్ల పితామహుడు నకారా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఏపీ వీరన్న మాట్లాడారు. అనంతరం పెన్షనర్లలో 80సంవత్సరాలు దాటిన వారికి శాలువాలు కప్పి సత్కరించారు. పోలుకంటయ్య, సుందరబాయి, అబ్దుల్ కరీమ్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ కుటుంబానికి పరామర్శ

పెద్దకడుబూరు , డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): పెద్దకడబూరులోని టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ హనుమంతు రెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. మంగళవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను చంద్రశేఖర్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డిలను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు రమాకాంత్ రెడ్డి, అత్రిగౌడ్, పన్నాగ వెంకటేశ్ స్వామి, వెంకటపతి రాజు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

గోనెగండ్ల, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీడీవో మణిమంజరి అన్నారు. మంగళవారం గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశ భవనంలో గ్రామస్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రాంతీయకరణ అనే అంశం-2పై సర్పంచ్‌లు, వీఆర్వోలు, సర్వేయర్లు, ఇంజనీర్‌అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంట్‌లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ అనంతశయన, సతీష్, శివశంకర్, శ్రీనివాసులు, తాటికొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి

గోనెగండ్ల, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలని జిల్లా సీఎం క్రెడిట్ అమర్‌నాథ్ శ్రీనివాసులు, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ నరేష్ బాబు అన్నారు. మంగళవారం గోనెగండ్లలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత మహోత్సవం రైతు సమ్మేళనం కార్యక్రమం ఈ నెల 16 నుంచి 23 వరకు మండలంలో గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ సిబ్బంది జాకబ్, మధుమనోహర్, కౌసల్య, రాఘవేంద్ర పాల్గొన్నారు.